5. మాసశివరాత్రి, ఉపాధ్యాయ దినోత్సవం, శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం
6. పోలాంబావ్రతం, రుద్ర, సావర్ణి మన్వాది, అన్వాధానం
7. కుశగ్రహణం, పిం.పి.యజ్ఞ:

భాద్రపదమాసము

8. కల్కి జయంతి
9. తామసమన్వాది, షోడశోమావ్రతం, హరితాళికావ్రతం, సంపత్ప్రగౌరీ వ్రతం
10. శ్రీసిద్ధివినాయక చతుర్థి, శ్రీ గణపతి నవరాత్రారంభ: శివచతుర్థి:
11. ఋషిపంచమి, ఆగస్త్యార్ఘం
12. సూర్యషష్ఠి స్కందదర్శనం, బోద్ధ జయన్తి
13. ఆముక్తాభరణ సప్తమి
14. దుర్గాష్టమి, ఉత్తరాకార్తె
15. నందాదేవిపూజ, కేదారవ్రతం
16. క్షీరవ్రతారంభ:
17. మతత్రయ11శి, పరివర్తన11శి, శకటదానం, కన్యాసంక్రమణ షడశీతి పుణ్యకాల:, అత్వర:
18. శక్ర12శి, శక్రధ్వజోత్థాపనం, విష్ణుపరివర్తనో మహోత్సవం కల్కి12శి, శ్రావణ12శి,వామన జయన్తి
20. అనంత పద్మనాభ14శి
21. అన్వాధానం, ఉమామహేశ్వర వ్రతం, ఉపాంగ లలితాగౌరీవ్రతం, లోకపాలకపూజ
22. మహాలయపక్ష ప్రారంభం
23. అశూన్య శయన వ్రతం భోగి

24. బృహత్యుమా వ్రతం, ఉండ్రాళ్ళతద్ది, బహుళా వ్రతం, విశాలాక్షియాత్ర
25. భరణీమహాలయాః, మహాభరణి
27. చంద్రషష్ఠి, హస్తకార్తె
28. వ్యతీపాత మహాలయః
29. సూర్యసావర్ణ మన్వాదిః, ఆర్ద్రాష్టమి, మధ్యాష్టమి, మహాలక్ష్మి వ్రతారంభః ఉమామహేశ్వర పూజ
30. అవినవమి, దుర్గాదేవ్యుద్యాపనము

అక్టో 2. మతత్రయ11శి, మహాత్మాగాంధీజయన్తి
3. యతిమహాలయం
4. గజచ్ఛాయాపర్వం, కలియుగాదిః
5. విషశస్త్ర హతమహాలయం, మాసశివరాత్రి
6. మహాలయా30స్య, కుశగ్రహణం

అశ్వయుజ మాసము

7. దేవీనవరాత్రారంభః, శరన్నవరాత్రా రంభః, కలశస్థాపనం, దౌహిత్ర ప్రతి పత, చంద్రదర్శనం, ప్రస్యవృద్ధి గౌరీవ్రతం
8. ప్రీతివిదియ
10. ఉపాంగలలితా గౌరీవ్రతం
11. నాగపూజ, చిత్తకార్తె
12. సరస్వతీపూజ, దేవీత్రిరాత్ర వ్రతం
13. మహాష్టమి, దుర్గాష్టమి
14. మహార్నవమి, స్వారోచిష మన్వాది, బలిహోమం
15. విజయదశమి, శమీపూజ, అపరాజితా దేవీపూజ, సరస్వత్యుద్యాపనము, సోపపదము, దశరథ గౌరీవ్రతం, ద్విదళ వ్రతం
17. గోద్వాదశి, పద్మనాభ ద్వాదశి, దానఫల వ్రతారంభః
20. కౌముద్యుత్సవం, అక్షక్రీడ, ఆగ్రయణం
22. అశూన్యశయన వ్రతం, భోగి
23. చంద్రోదయోమా వ్రతం, అట్లతద్ది, లలితాదేవి యాత్ర
24. స్వాతికార్తె

నవ1. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం, మతత్రయ11శి
2 ధన్వంతరి జయంతి
3. నరక చతుర్దశి, బృహద్దీపదానం, ప్రేతచతుర్దశి, యమతర్పణం మాసపత్ర భక్షణం మాసశివరాత్రి
4. దీపావళి30స్య, ఉల్కా ప్రదర్శనం, అలక్ష్మీనిస్సరణం, కేదారవ్రతం ఆకాశదీప ప్రారంభః ఘూర్జరవత్సరాది

కార్తీకమాసము

5. అఖండదీప ప్రారంభము, మంగళ మాలికా బలిపూజా, గోక్రీడనం
6. యమ విదియ, భగినీహస్త భోజనం, రంజాన్‌నెల ప్రారంభం
7. త్రిలోచన గౌరీవ్రతం
8. నాగచతుర్థి
9. నాగపంచమి
11. శ్రీమద్విద్యాశంకర భగవత్పాదాచార్యాణాం అంబికాయోగ ప్రవేశః
12. గోష్టాష్టమి, కార్తవీర్య జయంతి
13. కృతయుగాదిః, విష్ణుత్రిరాత్రవ్రతః
14. యాజ్ఞవల్క్యజయంతి, జవహర్ లాల్ జయంతి, బాలలదినోత్సవం
15. మతత్రయ11శి, దేవోద్ధాపనము
16. క్షీరాబ్ధిద్వాదశి, చిల్కుద్వాదశి, యోగిద్వాదశి, స్వాయంభువ మన్వాదిః
18. వైకుంఠ14ర్దశి, పాషాణ చతుర్దశి, విశ్వేశ్వర ప్రతిష్ఠ
19. మహాకార్తికి, కార్తీకపూర్ణిమ, ధాత్రీపూజ, ధాత్రీదానం, కార్తీకవ్రతోద్యాపనం, తులస్యుద్యాపనము, గౌరీవ్రతం, వృషోత్సర్గః త్రిపురోత్సవం, జ్వాలాతోరణం, కుమారస్వామి దర్శనం, దక్షసావర్ణిమన్వాది
20. అనూరాధకార్తె
22. చాతుర్మాస్య విదియ, అశూన్యశయనవ్రతం
26. సావిత్రీకల్పః
30. మతత్రయ11శి

డిసె1. గోవత్స ద్వాదశి
3. కృష్ణాంగారక చతుర్దశి, మాసశివరాత్రి

మార్గశిరమాసము

5. చంద్రదర్శనం,

ఉత్తరశృంగస్సమార్థ: రంజాన్
6. రంభావ్రతం
9. నాగపంచమి
10. సుబ్రహ్మణ్యషష్ఠి, సంహారషష్ఠి మల్లారిషష్ఠి తీర్థోత్సవాది:మిత్ర సప్తమీ, నందా సప్తమి
11. కాలభైరవాష్టమి
12. ప్రళయకల్పః, నందినిదేవిపూజ
15. మతత్రయ11శి, గీతాజయంతి, కుసుమ కుమారీదేవి జన్మదినం
16. మత్స్యద్వాదశి, అఖండ ద్వాదశి
17. హనుమద్వ్రతం
18. పాషాణ చతుర్దశి
19. దత్తాత్రేయజయన్తి, చంద్రపూజ సువర్ణలవణ దానం
21. పరశురామ జయంతి
25. క్రిష్టమస్
30. మతత్రయ11శి

2003 జనవరి

1. ఆంగ్ల సంవత్సరాది, మాసశివరాత్రి

పుష్యమాసము

14. వైకుంఠఏకాదశి, ముక్కోటి ఏకాదశిభోగి
15. మకరసంక్రమణం, ఉత్తరాయణ పుణ్యకాలః
16. కనుమ, వీరవాసరం కోటసత్తెమ్మ అమ్మవారిజాతర మత్స్యద్వాదశి
17. ముక్కనుమ,సావిత్రీగౌరీ వ్రతం, బొమ్మల నోము ప్రారంభం
26. రిపబ్లిక్ డే
28. మతత్రయ11శి
30. మాసశివరాత్రి, మహాత్మాగాంధీవర్ధంతి

ఫిబ్ర1 చొల్లంగి30స్న
2 చంద్ర దర్శనము, ఉత్తరశృంగ శూన్యార్థః, యోగః
4. గుడలవణదానం
5. తిలచతుర్థి, శాంతచతుర్థి, వరదా చతుర్థి, సోపపదం
6. శ్రీపంచమి, వసంతోత్సవారంభం
8. రథసప్తమి, వైవస్వతమన్వాది, సూర్యజయన్తి అభోజ్యారవ్రతం, నిఖిలవ్రతం, సూర్యచంద్రవ్రతారంభోద్యాపనం
9. భీష్మాష్టమి
10. నందినిదేవిపూజ
11. బక్రీద్
12. భీష్మ11శి, అంతర్వేది తీర్థం భీష్మపంచక వ్రతం, భీమ12శి, వరాహద్వాదశి, కుంభసంక్రమణం
14. వరాహకల్పః
16. మహామాఘి, తిలపాత్ర కంచుక బలిదానం
27. మతత్రయ11శి
28. తిలద్వాదశి, టైలర్స్ డే

మార్చి1 మాసశివరాత్రి, మహాశివరాత్రి ఆరటం తీర్థం, కోటిపల్లి తీర్థం
2. ద్వాపరయుగాది:
3. బ్రహ్మపూజ, నవనీత ధేనుదానం

ఫాల్గుణమాసము

4. చంద్రదర్శనం, సమశృంగలంత్యర్థః
6. తిలచతుర్థి
7. పుత్రగణపతి వ్రతం
8. శ్రీకంఠ జయంతి
9. బోధానంద జయంతి
11. లక్ష్మ్యా, సీతాయాశ్చ పూజ
13. అత్తిలి మండలం బల్లిపాడు, శ్రీమదనగోపాలస్వామితిరు కళ్యాణం, మొహర్రం
14. మతత్రయ11శి, మదనగోపాల స్వామి రథోత్సవం
15. నృసింహ ద్వాదశి
18. హోళికాపూర్ణిమ, బ్రహ్మసావర్ణి మన్వాది, అన్నదానం
19. వసంతోత్సవం, చూతకుసుమ భక్షణం
20. చాతుర్మాస్య విదియ
21. బ్రహ్మకల్పః
22. శకసంవత్సరం(1925) శాలిశక ప్రా.
28. మతత్రయ11శి
31. మాసశివరాత్రి

ఏప్రి1 పింపి.యజ్ఞః,
2. శ్రీస్వభాను ఉగాది

వర్షయోగములు



చైత్రమాసము : ఇందు గురునకు సౌమ్యనాడి యందును మిగిలిన గ్రహములకు వాయు, మహావాయు, దహననాడులందును సంచారము కలదు. శు2అంగారక చలనము శు2లగా పురశ్శుక్రుడు . శు13లగా బుధ, శుక్ర సమాగమంబ.12లగా మృగశిరా కుజుడు వృష్టి ప్రదములు శు2వ1పురోరంగారకుడు మాసం పురశ్శని శు2లగా మేషరవి అనావృష్టి ప్రదములు మాసమంతయూ మేఘాడంబరము, వాయుప్రాబల్యము కలిగి పూర్ణిమ, అమావాస్యా ప్రాంతమున ఖండ వృష్టి కల్గును. చాంద్ర యోగములచే ఏప్రి 14, 15, 19, 20, 25, 30, మే 4, 5 తేదీలలో ఖండ వృష్టి కలుగును.

వైశాఖమాసం : ఇందు కుజ, గురు, శుక్రులకు సౌమ్య, రసనాడులందును, మిగిలిన గ్రహములకు వాయు, మహావాయుదహననాడులందును సంచారము కలదు. బ3వ. మృగశిర కుజుడు బ14వ. బుధ, శుక్రుల ఏక రాశి స్థితి శు4లగా బ.14వ. బుధ వక్ర బుజాశ్శుక్రుడున్నూ వృష్టి ప్రదములు మాసమంతయూ పురోరంగారకుడు, పురోగురుడు, కుజ, గురుల ఏక రాశి స్థితి శు2 వృషభరాశి యందు పంచగ్రహకూటములు కలదు. మాసమంతయూ మేఘాడంబరము కలిగి శుద్ధమున ఖండవృష్టి, బహుళమున అనావృష్టి కలుగును. చాంద్రయోగములచే మే 14, 15, 16, 22 ,23, 26, 27 31 జూన్ 9, 10 తేదీలలో ఖండ వృష్టి కలుగును.

జ్యేష్ఠమాసము : ఇందు శని, రాహు, కేతువులకు దహన, వాయునాడుల యందు, మిగిలిన గ్రహములకు దహన సౌమ్య, రస, జల, అమృత నాడులందును సంచారమూ గలదు. బ9అంగారకచలనం, బ10 గురు చలనం బ11గుర్వస్తమయము బ10లగా. ప్రాగ్దిశి మఘాది పంచక శుక్రుడు వృష్టి ప్రదములు శు1లగా బ14వ పురశ్శుక్రరవిమధ్యం శు5లగా బ9 వ. పురోరంగారక రవిమధ్యము కుజగురులకు ఏకారాశి స్థితి. శుద్ధమున మేఘాడం బరము కలిగి అమావాస్య ప్రాంతమున వర్షములు కురియును చాంద్ర యోగములచే జూన్ 11, 12, 14, 15, 18, 19, 22, 23, 27, 28, జూలై 3, 4, 5, 7 తేదీలలో ఆకస్మిక వర్షములు కురియును.

ఆషాఢమాసము : ఇందు రవి, కుజ, బుధ, గురు, శుక్రులకు రస, జల, అమృత నాడులందునూ శని, రాహు, కేతులకు దహనవాయునాడులందును సంచారము కలదు. శు14శని చలనము బ9గురూదయము శు8లగా బ8వర. పురశ్శుక్రుడు మాసమంతయూ ప్రాగ్దిశి మఘాది పంచక శుక్రుడున్నూ శు4వ ఆర్ద్రా బుధుడును కలదు. శు9వ పురోరంగారకుడు మాసమంతయూ కుజ, గురుల ఏక రాశి స్థితి, బ9లగా పురో బుధుడు. పూర్ణిమ ప్రాంతమున వర్షములు, అమావాస్య ప్రాంతమున వాయు

ప్రాబల్యము కలిగి స్వల్ప వృష్టి కలుగును. చాంద్రయోగము లచే జూలై 11, 12, 14, 18, 19, 23, 25, 29, 30 ఆగ 2, 7, 8 తేదీలలో వర్షములు కురియును.

శ్రావణమాసము : ఇందు రాహు, కేతువులకు వాయు నాడి యందును మిగిలిన గ్రహములకు అమృత, జల, రస, సౌమ్య నాడీ సంచారము కలదు. శు12 అంగారక చలనం, శు14లగా. బ8వ బుధ శుక్రలకేక రాశి స్థితి మాసమంతయూ ప్రాగ్దిశి మఘాది పంచక శుక్రుడు వృష్టి ప్రదములు శు10వ పురో బుధుడు శు14లగా పురో బుధ రవి మధ్యము శు10వ పురశ్శుక్రు రవిమధ్యం శు12లగా సింహాంగారకుడు అనావృష్టి ప్రదములు శు10వ పతంగ మార్గకుజుడు కలడు. శు10వ గాలితో కూడిన వర్షములు, శుద్ధమున అధిక వర్షములు, బహుళమున అనావృష్టి కలుగును. చాంద్ర యోగములచే ఆగ 9, 12, 13, 16, 17, 20, 21, 25, 26 సెప్టెం 2, 3 తేదీలలో వర్షములు కురియును.

భాద్రపదమాసము : ఇందు శుక్ర, రాహు కేతులకు వాయు, మహావాయు నాడులందు, మిగిలిన గ్రహములకు రస, జల, సౌమ్య, అమృత నాడు లందు సంచారము కలదు. బ.30స్య అంగారక చలనం శు9లగా బుధో వక్రీ బుజాశ్శుక్రుడు బ.30స్య వరకు సింహాంగారకుడు శు11లగా 30స్య వరకు పురశ్శుక్ర రవి మధ్యము మాసం ప్రాగ్దిశి మఘాది పంచక శుక్రుడు కలవు. పూర్ణిమ ప్రాంతమున స్వల్ప వర్షములు బహుళమున అనావృష్టి కలుగును. మాసమంతా మేఘ ప్రాబల్యము కలిగి యుండును. చాంద్ర యోగములచే సెప్టెం 10, 11, 17, 18, 22, 23, 25, 29, 30 అక్టో 1, 2, 6, తేదీలలో వర్షములు కురియును.

ఆశ్వీయుజమాసము : ఇందు రవి, కుజ, బుధ, గురులకు సౌమ్య రస, అమృతనాడులందును, శుక్ర, శని, రాహువులకు దహన వాయునాడు లందును సంచారము కలదు. బ5శుక్రాస్తమయము శు15లగా శుక్రోవక్రి బుజార్బుధుడు శు7ల. శని వక్రారంభము. బ7లగా బుధ శుక్రుల ఏక రాశి శు12వర, రవి కుజులకేక రాశి స్థితి శు12లగా బ9వరకు పురశుక్ర రవి మధ్యము కలవు. శుద్ధమున స్వల్ప వర్షములు బ7లగా అధిక వర్షములు కురియును. చాంద్రయోగములచే అక్టోబరు 7, 8, 12, 13, 15, 16, 20, 21, 26, 27, 28 నవం 2, 3 తేదీలలో వర్షములు కురియును.

కార్తీకమాసము : ఇందు గురునకు జలనాడియందును మిగిలిన గ్రహము లకు వాయు, మహావాయు దహన నాడులందును సంచారము కలదు. శు1వ శుక్రోదయము బ2 అంగారక చలనం బ14వ శుక్రోవక్రీ బుజార్బుధుడు శు11వ బుధ, శుక్ర సమాగమము శు7లగా బ13వరకు చిత్రా కుజుడున్నూ వృష్టి ప్రదములు మాసం పశ్చిమ దిశిస్వాతిత్రయ శుక్రుడున్నూ కలవు. మాసమంతయూ, వాయుప్రాజల్యము కలిగి యుండుమ. శుద్ధమున గాలితో కూడిన వర్షములు బహుళమున అనావృష్టి కలుగును.

చాంద్రయోగములచే నవం 5, 6, 8, 9, 11, 12, 16, 17, 18, 22 డిసెం 1,2 తేదీలలో వర్షములు కురియును.

మార్గశీర్షమాసము : ఇందు గురు, బుధులకు సౌమ్య, రస, అమృతనాడు లందును మిగిలిన గ్రహములకు వాయు, మహావాయు దహననాడు లందును సంచారము కలదు. శు1లగా. బ3వరకు స్వాతీ కుజుడు బ14లుగా విశాఖా కుజుడున్నూ శు12 వరకు పురోబుధుడు బ12లగా పురో బుధ, రవి మధ్యము శు1లగా గురు వక్రము పశ్చిమ దిశ స్వాతిత్రయ శుక్రుడున్నూ కలవు శుద్ధమున అనావృష్టి. బహుళమున ఖండ వృష్టి కలుగును. చాంద్రయోగములచే డిసెం. 6, 7, 8, 9, 15, 16, 19, 20, 21, 28, 29 తేదీలలో ఆకస్మిక వర్ష సూచన గలదు.

పుష్యమాసము : ఇందు రవి, గురు, శుక్రులకు సౌమ్య, రస, జల, అమృత నాడులందును మిగిలిన గ్రహములను వాయు, మహావాయునాడు లందనూ సంచారము కలదు. శు5 అంగారక చలనం శు6బు వృషభ రాశికి శని వక్రము శు11లగా పురోరవి, బ13లగా బుధ, శుక్రుల ఏక రాశిస్థితి శ8వరకు విశాఖ కుజుడున్నూ శు11వరకు రవి శని సమసప్తకం బ13లగా గురు, శుక్ర షష్టాకము శు6లగా శని, కుజ సమసప్తకము కలదు. శుద్ధమున స్వల్ప వర్షములు బహుళమున అనావృష్టి కలుగును. చాంద్ర యోగములచే జన 5, 7, 8, 11, 12, 17, 18 25, 26, ఫిబ్ర 1, తేదీలలో ఖండ వృష్టి కలుగును.

మాఘమాసము : ఇందు కుజ, రాహువులకు వాయు, దహన నాడు లందనూ మిగిలిన గ్రహములకు అమృత, జల, రస నాడులందును సంచా రము కలదు. బ8లగా బ13 వర బుధ, శుక్రుల ఏక రాశి స్థితి శు7వ బుధ, శుక్రులకు ఏక రాశిస్థితి బ8లగా గురు, శుక్రులకు సమసప్తకం బ7 అంగారక చలనం వృష్టి పదములు శు11వ పురో రవి బ7లగా కుజ గురు షష్టాష్టకము బ8వ గురు, శుక్ర షష్టాకము కలవు. అనావృష్టి యోగములు హెచ్చుగా కలవు. అమావాస్యా ప్రాంతమున ఖండ వృష్టి కలుగును. చాంద్రయోగములచే ఫిబ్ర 6, 7, 10, 11, 15, 16, 23, 24 మార్చి 1 తేదీలలో ఆకస్మిక వర్షసూచన కలదు.

ఫాల్గుణమాసము : ఇందు కుజరాహువులకు వాయు, మహావాయునాడు లందు, మిగిలిన గ్రహములకు అమృత, జల, రస, సౌమ్య నాడు లందును సంచారము కలదు. బ4న గురు, శుక్ర సమసప్తకం మాసం కుజ, గురు షష్టాష్టకము బ4లగా. గురు, శుక్ర షష్టాష్టకము మాసం శని, కుజషష్టాష్ట కము శు11 వరకు శని, రవి షష్టిష్టకము కలదు. మాసమంతయూ అనావృష్టి యోగములు హెచ్చు. మేఘాడంబరము, ఖండ వృష్టి కలుగును. చాంద్రయోగములచే మార్చి 7, 8, 11, 12, 15, 16, 19, 20, 23, 24 తేదీలలో ఆకస్మిక వర్షసూచనలు కలవు.

ధరలు



చైత్రమాసము : శు2లగాయతు ఫలములు, చెరకు, తిలలు, తైలాదులు, వడ్లు, పిండి సర్వ ధాన్యములు, గుల్లములు, వస్త్రముల ధర హెచ్చును. శు4లగా. మోదికి, నూలుకు, వస్త్రములకు, విశేష ధరలు కలుగును. శు5లగా. ధాన్యాదులకు ధరహెచ్చును. కంబళ్ళు, చిరు పెసలు, గోవులు, నూనె, వెండి సామానులు, బంగారము ధర హెచ్చును. బ1లగా. పొట్టు ధాన్యములు, వక్కలు, ఏలకులు, జాజి ఫలము, గావులు, టెంకాయలు, పెసలు, ధాన్యము, మిరియాలు, ఔషధులు, నూవులు, నేయి, నూనె, పగడములు, శనగలు, అవిసె గింజలు, బెల్లము, కొఱ్ఱలు, కందులు, గోధుములు, బియ్యము అడవి పెసలు, శనగలు ధర హెచ్చును. బ7లగా. దూదికి, వస్త్రములకు, నూలు, నువ్వులకు ధర హెచ్చును. యవ, గోధుమ, ధాన్యమునకు ధర హెచ్చును. చెరకు, పాలు, నేయి ధరలు సమము మాంసము, పసుపు, కూరలు, చింతపండు, ధాన్యము కొంచెము ధర తగ్గును. మానె సరుకులు, పెసలు, మినుగులు, కుంకుళ్ళు, ఇనుము, వస్త్రములు, కంబళ్ళు ధర పెరుగును.

వైశాఖమాసము : శు1లగా. యవలు, సన్నబియ్యము, గోధుములు, పెసలు, నెల్ల ఆవాలు, చిరు శనగలు, ధాన్యము, అడవి పెసలు, చక్కెర, పిప్పళ్ళు, వక్కలు, పొట్టు ధాన్యములు, గోధుమలు, ఎఱ్ఱని వస్త్రములు, ఉప్పు, నూవులు, నూనె, రస ద్రవ్యములు, సజ్జలు, మిరపకాయలు, నేయి, బెల్లము, చక్కెర, కర్పూరము, ప్రత్తి, కుసుమములు, నూనెలు, వేరుశెనగ, మినుగులు, తిలలు, అగరు, పొట్టు ధాన్యములు, బంగారము, భోజన పదార్థములు వడ్లు, యవలు, శనగలు, ధాతుపదార్థములు, ధర హెచ్చును. శు14లగా, దూదికి, నూలుకు నూవులకు, ధాన్యములు రస ద్రవ్యములు, సర్వధాతువులకు, జీలకర్రకు, కంబళ్ళకు ధర పెరుగును. మాంసము, పసుపు, పసుపు కొమ్ములు, ధాన్యము, కొబ్బరి ధర నిలబాటు వాలాజీ వస్త్రములు, నువ్వులు, చింతపండు, పెసలు, ధర పెరుగును. వెండి తగ్గును, ధాతువులకు ధర సమము.

జ్యేష్ఠమాసము : శు1లగా. గుఱ్ఱములకు, ఏనుగులు, ఎద్దులు, స్ఫటిక రాళ్ళకు లక్క, కొఱ్ఱలు, భోజన పదార్థములు ఇనుము, నేయి, ధర హెచ్చును. శు5లగా ధాన్యములు; గోధుమలు, శనగలు, ఉప్పు, ప్రత్తి, వేరుశనగ, నువ్వులు, నూనె, రస ద్రవ్యములు, రత్నములు, యవలు, తేనె, పాలు, పెరుగు, తైలములు, తిలలు ధర హెచ్చును. శు2లగా. ధాన్యాదు లకు, దూదికి, నూలుకు, దూదికి వెల హెచ్చును. మాంసం, ధాన్యము, కందులు, బెల్లం, పసుపు, వస్త్రములు, నేయి, మిర్చి, ఆవాలు, కొబ్బరి, కూరలు, ధర హెచ్చును. ఉప్పు, సర్వ విధములయిన రస ద్రవ్యములకు, కస్తూరి, సుగంధ ద్రవ్యములకు, ధర హెచ్చును. శనగలు బంగారము, ప్రత్తి, నూలుకు కుసుమములకు, పచ్చపట్టునకు ధర హెచ్చును.

ఆషాఢమాసము : శు1లగా బంగారము, వెండి, నెయ్యి, నార, ఆవాలు, సజ్జలకు, నూనెకు, తెల్లని వస్తువులు, రస ద్రవ్యములు, మిర్చి, చింతపండు, బెల్లము, ధాన్యము, సైంధవలవణము, ప్రత్తి, ఉప్పు ధర హెచ్చును. బ10లగా. గోధుమ, శనగ, మిరియాలు, కొఱ్ఱలు, వరి, కందులు, బియ్యం, అడవి పెసలు, శనగలు, రాగి ధాతువులు, రత్నములు, ముత్యములు ధర హెచ్చును. శు11లగా. ప్రత్తి, నూలు, కుసుమములు, పచ్చపట్టునకు, నెయ్యి, ఆవాలు, సజ్జలు, కొబ్బరి, వేరుశెనగ, చింతపండు, బెల్లము ధర హెచ్చును.

మాంసం, పసుపు, వస్త్రములు, ధర నిలబాటు, బ6లగా. ధాతు వస్తువులు, రత్నములు, ముత్యములు, ధర హెచ్చును. బ4లగా. అడవి పెసలు, శెనగలు, కందులు, బియ్యం, గోధుమ ధరహెచ్చును. బ8లగా. పొట్టు ధాన్యాలు, మిరియాలు, ఓషధులు, చక్కెర, పిప్పళ్ళు, వక్కలు ధర తగ్గును.

శ్రావణమాసము : శు10 లగా. గోధుమలు, శెనగలు, ఉప్పు, ప్రత్తి, వేరు శెనగ, నువ్వులు, నూనె, రస ద్రవ్యములు, రత్నములు, యవలు, తేనె పాలు, పెరుగు, నేయి, చక్కెర, పిప్పళ్ళు, వక్కలు, పొట్టు ధాన్యములు, అడవి పెసలు, మిరియాలు, వన మూలికలు, ధర పెరుగును. శు2 లగా. నూనెలు, నేయి, పగడం, శెనగలు, బెల్లం, బంగారం, నువ్వులు, మినుగులు, పెసలు, ముత్యములు, వెండి, ధాతువులు, రత్నములు, బియ్యము, అడవి పెసలు, శనగలు ధర హెచ్చును. మాంసము, చింతపండు, ధాన్యము, కూరలు, పెసలు, కొబ్బరి వేరుశెనగ ధర సమము. పసుపు, బెల్లం, గోధుమ ధరహెచ్చును. శు2లగా. బంగారం, ధాతువులు, వెండి, రత్నములు ధర హెచ్చును. శు12లగా. పొట్టు ధాన్యములు, అడవి పెసలు సర్వ ఓషధులు మిరియాలు ధర హెచ్చును.

భాద్రపదమాసము : శు11లగా. ఎఱ్ఱని వస్త్రములు, గోధుమలు, ఉప్పు నూవులు నూనె, నేయి, రస ద్రవ్యములు, సజ్జలు, ఖిరపకాయలు, బెల్లం, చక్కెర, కర్పూరము, సుగంధ ద్రవ్యములు, ప్రత్తి, కుసుమములు వేరు శెనగ, ధాన్యమునకు ధర హెచ్చును. శు7లగా. అగరు నూనెలకు ఎద్దులకు, పెసలకు, బియ్యము, కొఱ్ఱము, సైంధవ లవణము, ఉల్లిపాయలు, మద్ది, టెంకాయలు, వక్కలు, ముత్యములు, కంబళ్ళు ధర హెచ్చును. బ6లగా. శ్రీగంధము, కస్తూరి, కర్పూరము, దేవదారు, అగరు, రక్త చందనము కందగడ్డలు, బెల్లము, ఖండచక్కెర, చక్కెర, నూనె, నేయి, సన్నబియ్యము రత్నములు, ముత్యములు, ధర హెచ్చును. మాంసం ధాన్యములు, కందులు, పెసలు, మిర్చి, మినుగులు, ధర పెరుగును. నువ్వులు పెసలు ధర నిలబాటు.

ఆశ్వయుజమాసము: శు5లగా బంగారం, రత్నములు, బెల్లం, మినుగులు, పగడము, గుఱ్ఱములు ధర హెచ్చును. పౌర్ణమి లగాయేతు ధాన్యము, నెయ్యి, బెల్లము, ఉప్పు, వక్కలు, మిరియాలు, ఆవాలు, నూనెపదార్థములు, ఖర్జూరము, ఇంగువ, నూనె, నువ్వులు, ఆళ్ళు, సుగంధ ద్రవ్యములు, వ్రేళ్ళు, తీగలు, నార, ధర హెచ్చును. మాంసం, పసుపు, ధాన్యము, పసుపు కొమ్ములు కొబ్బరి ధర నిలబాటు. వాలాజీ వస్త్రములు, చింత పండు, పెసలు, మినుగులు, ధర పెరుగును. శు1లగా. కుంకుమాదులకు, రసద్రవ్యములకు, ధర హెచ్చును. శు10 లగా. బెల్లము, ఖండ చక్కెర, నువ్వులు, నూనె, నేయి, సన్న బియ్యము, రత్నములు ధర తగ్గును. శు11లగా. సుగంధ ద్రవ్యములు, వ్రేళ్ళు, తీగలు, ధర తగ్గును.

కార్తీకమాసము : శు1లగా. వడ్లు, గోధుమలు, పెసలు, అలచంద, ఆహార పదార్థములు, యవలు, రత్నాలు, వజ్రములు, ధాతువస్తువులు, నూవులు, నూనె, బంగారము వెండి, ముత్యములు, ధర పెరుగును. శు2లగా వడ్లు, గోధుమ, ధర పెరుగును. శు12 లగా. ధాన్యము, మూల వస్తువులు, సమార్థము. బ6లగా చెరకు, వరి, నేయి, పొట్టు ధాన్యములు, అడవి పెసలు, మిరియాలు, ఓషదులు, ధర పెరుగును. మాంసము, కందులు, బెల్లము, పసుపు, వస్త్రములు, నేయి, మిర్చి, ఆవాలు, కొబ్బరి, కూరలు, ధర పెరుగును. శు7వరకు బెల్లము, ఖండ చక్కెర, నూలు, నువ్వులు, నూనె ధర హెచ్చును. శు7లగా జాజికాయలు, కొఱ్ఱలు, వ్రేళ్ళు, జాపత్రి, సర్వధాన్యములు, సర్వలోహములు, సర్వ ఓషదులు, దేవదారు, కలప సామానులు ధర హెచ్చును.

మార్గశిరమాసము : శు1లగా. లక్క, బెల్లం, దూది, గోధుమలు, కర్పూరం, పాదరసము, ఇంగువ ధర పెరుగును. శు12లగా. తిలలు, తైలములు, ప్రత్తి దూది, దారము, తెల్లని వస్తువులు, రస ద్రవ్యములు, కుసుమములు, తెల్లని ధాన్యములు సైంధవ లవణము, ప్రత్తి, ఉప్పు, ధర హెచ్చును. శు7లగా. బంగారము, నేయి, వెండి, బియ్యము, ఆవాలు, సజ్జలు, నూనె, నువ్వులు ఇంగువ ధర హెచ్చును. బ10లగా. నూనె, నువ్వులు, ఉప్పు, మిరియాలు, రస ద్రవ్యములు, చందనము, సుగంధ ద్రవ్యములు ధర పెరుగును. మాంసము, ధాన్యము, పసుపు, వస్త్రములు, ధర నిలబాటు. కొబ్బరి, వేరుశెనగ, చింతపండు ధర పెరుగును. సుగంధ ద్రవ్యములు, వ్రేళ్ళ, తీగలు పెరుగును.

పుష్యమాసము : శు1లగాయతు వక్కలు, కరక్కాయలు, ఏలకులు, జాజి కాయలు, టెంకాయలు, నూనె, నువ్వులు, ఉప్పు, మిర్చి, మిరియాలు, రస ద్రవ్యములు సుగంధ ద్రవ్యములు, ధర పెరుగును. శు6లగా వృషభ ములు, గుఱ్ఱములు, ఏనుగులు, లోహములు, ధాతువులు, నేయి, ధర పెరుగును. శు11లగా. గోధుమలు, ఎఱ్ఱని వస్త్రములు, ఉప్పు, నువ్వులు, నూనె, రసద్రవ్యములు, బెల్లం, చక్కెర, కర్పూరము, సుగంధ ద్రవ్యములు, ప్రత్తి, కుసుమములు, నూనె, కిరాణావస్తువులు, వేరు శనగ ధర హెచ్చును. శు11లగా. ధాన్యాదులకు ధర సమము. బ6లగా. శర్కర, మల్లెపూవులు, పొట్టు ధాన్యములు, ఏలకులు జాజీఫలము, పెసలు, నువ్వులు, నూనె, నేయి, పగడము, శనగలు, అవిసె గింజలు, బెల్లము, కొఱ్ఱలు, బియ్యము, యవలు, రత్నములు, వస్తువులు, ధాతువులు, ధర హెచ్చును. మాంసము, వస్త్రములు, చింతపండు, ధాన్యము కూరలు, పెసలు, మినుగులు, కొబ్బరి వేరుశనగ ధర సమము.

మాఘమాసము : శు5లగా యవలు, గోధుమలు, సన్న బియ్యము, పెసలు, నల్ల ఆవాలు, చిరుశనగలు, ధాన్యము, అడవి పెసలు, ధర హెచ్చును. శు11లగా. ఉప్పు నూనె, బంగారం, వెండి, ధాతువులు, కూరలు, ముత్య ములు, భోజన పదార్థములు, బెల్లము, అవిసె, ధాన్యము, శనగలు ధర హెచ్చును. బ3లగా. నూనెలు, కొత్తిలు, తేనె, ఆకులు, మూల వస్తువులు, శనగలు ధర పెరుగును. బ7లగా. పొట్టు ధాన్యములకు ధర హెచ్చును. మాంసము, ధాన్యము, కందులు, పెసలు, మిర్చి మినుగులు, నీరాలు ధర పెరుగును. నువ్వులు, పెసలు ధర నిలబాటు. శు10లగా. నూనె, నువ్వులు, ఉప్పు, మిరపకాయలు, మిరియాలు, రస ద్రవ్యములు, చందనము ధర తగ్గును. శు13లగా. బియ్యము యవలు, వజ్రాలు, ధాతువులు, నూవులు, నూనె ధర పెరుగును.

ఫాల్గుణమాసము : శు1లగా. బంగారం, రత్నములు, పెసలు, మినుగులు, గుఱ్ఱములు, పగడములు, తేనె, మవ్వులు, శర్కర, నువ్వులు, వడ్లు, విశేష ధరలు కలుగును. శు11లగా. కొఱ్ఱలు, ధాన్యములు, ఓషధాలు, దేవదారు ధర హెచ్చును. పౌర్ణమి లగా. నూనెలు, ధాన్యములు, ఉప్పు, ధర హెచ్చును. బ9లగా. కుంకుమాదులకు, బ14లగా. మణులు, ముత్యములు, వక్కలు, శ్రీఫలము ధర హెచ్చును. మాంసము, ధాన్యము, కందులు, బెల్లము, పసుపు, వస్త్రములు, నేయి, మిర్చి, ఆవాలు, నువ్వులు, కొబ్బరి, కూరలు, ధర పెరుగును. శు1లగా. బంగారము వెండి, సుగంధ ద్రవ్యములు, కూరలు, పట్టు వస్త్రములు ధర హెచ్చును. శు2లగా. నువ్వులు, మాలు, పగడము, నేయి, శనగలు, అవిసె గింజలు, కొఱ్ఱలు, ధరలు తగ్గును. శు14 లగా. మంజిష్ఠ, చెరకు, బెల్లము, చక్కెర, గోధుమ, శొంఠి, మిరియాలు, ఆళ్ళు, బియ్యము ధర తగ్గును.

గౌరీపంచాంగము

దివారాత్రి ప్రయాణములను 8 చే భాగించగా వచ్చిన లబ్దము దివరాత్రులలు ముహూర్తకాలంబగును.

దివా ముహూర్తములు

	ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
1	ఉద్యో	అమృ	రోగం	విషం	ఉద్యో	రోగం	విషం
2	లాభం	విషం	ఉద్యో	అమృ	విషం	జ్వరం	అమృ
3	విషం	ఉద్యో	జ్వరం	శుభం	జ్వరం	అమృ	జ్వరం
4	అమృ	లాభం	లాభం	ఉద్యో	లాభం	కలహం	ఉద్యో
5	శుభం	జ్వరం	అమృ	రోగం	అమృ	లాభం	శుభం
6	ధనం	అమృ	ఉద్యో	శుభం	విషం	సుజం	లాభం
7	అమృ	లాభం	విషం	ధనం	విషం	ధనం	ధనం
8	విషం	ధనం	లాభం	అమృ	జ్వరం	అమృ	లాభం

రాత్రి ముహూర్తములు

1	శుభం	రోగం	జ్వరం	లాభం	సుఖం	అమృ	విషం
2	అమృ	లాభం	ఉద్యో	రోగం	రోగం	జ్వరం	ఉద్యో
3	జ్వరం	ఉద్యో	కలహం	విషం	కలహం	కలహం	శుభం
4	రోగం	ధనం	లాభం	ఉద్యో	లాభం	లాభం	అమృ
5	కలహం	రోగం	రోగం	శుభం	ఉద్యో	శుభం	కలహం
6	లాభం	అమృ	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
7	ఉద్యో	విషం	ఉద్యో	ధనం	లాభం	అమృ	అమృ
8	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యో	విషం	లాభం

	రాహు కాలము	గుళిక కాలము	యమకంటక కాలము
ఆది	మ.గం.4-30ల 6-00	మ.గం 3-00ల 4-30వ	మ 12.0ల 1.30
సోమ	ఉ.గం. 7-30ల 9-00వ	మ.గం. 1-30ల 3-00వ	10.30ల 12.0
మం	మ. 3-00ల 4-30వ	మ.గం. 12-00ల 1-30వ	9.0ల 10.30ల
బు	మ. 12-00ల 1-30వ	ఉ.గం. 10-30ల 12-00వ	7-30ల 9.0
గు	మ. 1-30ల 3-00వ	ఉ.గం. 9-00ల 10-30వ	6-0ల 7-30
శు	ఉ. 10-30ల 12-00వ	ఉ.గం. 7-30ల 9-00వ	3-0ల 4-30
	ఉ. 9-00ల 10-30వ	ఉ.గం. 6-00ల 7-30వ	1-30ల 3-0



1. మేషరాశి ఫలం

అశ్విని: 1,2,3,4 పాదములు
భరణి: 1,2,3,4 పాదములు కృత్తిక: 1 పా.

ఆదాయం	14	వ్యయం	14
రాజపూజ్యం	3	అవమానం	6

ఈ రాశి వారికి గురుడు వత్సరాది నుండి 5.7.02 వరకు తృతీయ మందు లోహమూర్తి. తదారభ్య సంవత్సరాంతం వరకు చతుర్థమందు సువర్ణమూర్తి. సంవత్సర ప్రారంభము నుండి శని జూలై 23, 2002 వరకు ద్వితీయమందు లోహమూర్తి తదాది సంవత్సరము పూర్తి అగువరకు తృతీయ మందు తామ్ర మూర్తి. అదే విధంగా రాహు కేతువులు వత్సరాది 17.2.02 వరకు క్రమంగా తృతీయ, నవములందు లోహమూర్తులుగా ఉండి తదాది ద్వితీయ అష్టములలో సువర్ణమూర్తులుగా ఉన్నారు. ఈవిధంగా ప్రధానగ్రహముల మూర్తిమంత విచారణ, రవ్యాదీ స్వల్పకాల, గతుల గ్రహముల గమనముల ఆధారముగా ఫలితములు విచారించగా ఈసంవత్సరం జూలైనెలాఖరువరకు ప్రోత్సాహకరమైన అవకాశాలు తక్కువగా ఉన్నవి. ఆర్థికవ్యవహారాలు మందకొడిగా జరుగును. కోర్టు వ్యవహారాలు సామరస్యంలో రాజీపడుట మంచిది. సోదరులతో ఆచి, తూచి వ్యవహరించవలెను. ఏలినాటి శని ప్రభావము తీవ్రత ఉండదు. కానీ జూలై తర్వాత మానసిక చికాకులు, ఊహించని వ్యయం జరుగును. అయితే గురుని ఉచ్ఛస్థితి కారణంగా సత్కార్యాలకు శుభకార్యాలకు వినియోగమగును. విద్యార్థులు ఉత్తరార్థంలో మంచిఫలితములు సాధించెదరు. ఫైనాన్స్ వ్యాపారం చేయు వారికి ఉత్తరార్థము లాభదాయకము. ఫిబ్రవరి నెల మధ్యలో అనారోగ్య సూచనలు కనిపించుచున్నవి. యంత్రాగారంలలో పనిచేయువారు నేర్పుతో మెలగవలెను. రాజకీయ నాయకులకు ప్రత్యేక గుర్తింపు లేమీ లేవు. కళాకారులకు ఉత్తరార్థం ప్రోత్సాహకరంగా ఉన్నది. తరచు ప్రయాణాలు చేయువారు ఫిబ్రవరి వరకు జాగ్రత్త వహించాలి. మొత్తమ్మీద ఈ సంవత్సరం సాఫీగా జరిగిపోవును. స్త్రీలకు ఉత్సాహభరితంగా ప్రారంభమైన, చివరలో కొంచెం చికాకులు కలుగ జేయును. పారిశ్రామికవేత్తలకు ఉత్తరార్థం ప్రోత్సాహకరంగాఉండును. వైద్యులకు,ఇంజనీరింగ్ రంగాలకు చెందిన వారు ఫిబ్రవరినెలతర్వాత పదోన్నతలుకాని, ఆశించినమార్పులు కాని పొందగలరు.

ఏప్రియల్: ఈమాసమంతయూ శుభప్రదంగ ఉన్నది. మాసారంభంలో మాత్రం అనారోగ్యం కలుగును. మరియు వృధా వ్యయం జరుగును. అన్ని కార్యముల యందు విజయంసాధించెదరు. నూతనంగా వ్యాపారం ప్రారంభించుట, లేక వృత్తి యందు స్థిరత్వం పొందుట జరుగును. మానసిక ఉల్లాసం జరుగును. నష్టద్రవ్యప్రాప్తి కలుగును. వాహన సౌఖ్యం, క్రొత్తగా భూమి లభించగలదు.

మే: ఈ నెల అంతయూ అధికశుభము, స్వల్ప అపజయముగా ఉండును. దగ్గర బంధువులతో మనస్పర్థలు ఏర్పడును. వ్యాపారము చేయువారు తమ మిత్రుల సహకారం తో లాభసాటిగా వ్యాపారం చేయుదురు. యత్నకార్యసిద్ధి కలుగును. ప్రయాణాలవల్ల అలసట కలుగును. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించెదరు. నటనా రంగంలోని వారికి ఆదాయం ఉండును.

జూన్: ఈమాసం శుభాశుభమిశ్రమంగాఉండును. పైఅధికారుల నుండి ప్రశంసలు లభించును. వివాదముల నుండి దూరంగా ఉండవలెను. వ్యాపారులకు మాత్రం లాభసాటిగా ఉన్నది. వాహనాదులు కొనే అవకాశం ఉండును. కొత్తగా వృత్తి ప్రారంభించ దలచినవారు ఈ మాసము ఆగుట మంచిది.

జూలై: గత మాసము కంటె హెచ్చరికగా ఉన్నప్పటికీ సామాన్యంగానే ఉండును. సహచరుల నుండి సహకారము లభించగలదు. గత కొంతకాలంగా నడచుచున్న వివాదాలు తొలగిపోయి ప్రశాంతంగా ఉండును. రాజకీయ నాయకులకు అనారోగ్య సూచనలు కలవు. ఇంటి యందు శుభకార్యములు జరుగును సంతానమునకు సంబంధించి సంతోషకర సంఘటనలు జరుగును.

ఆగష్టు: అన్ని రంగములలోని వారికి అనుకూలముగా ఉన్నది..చిరకాలం నుండి అడ్డుతున్న కార్యక్రమాలను నిర్విఘ్నంగా నెరవేరును. ఆర్థికపరిస్థితి ఆశాజనకంగా ఉండును. పెద్దల నుండి ప్రోత్సాహకరమైన సలహాలు లభించును. శత్రుభయము, ధనవ్యయముతో పాటు ఋణబాధలు పెరుగును. ఉన్నతాధికారులకు మంచి యోగకాలం. పదోన్నతులు కానీ ప్రోత్సాహకాలు కానీ లభించగలవు.

సెప్టెంబరు: ఈమాసం సత్కార్యములపరంపరగా జరుగును. కోర్టు వ్యవహారములు అన్నియూ అనుకూలంగా తీర్పులు వచ్చును. అప్పులు తీరిపోవును. మానసిక ఉల్లాసము కలుగును. తీర్థయాత్రలు చేసెదరు. వ్యాపారం లాభదాయకంగా ఉన్నది. ఆరోగ్యములో చిన్న చిన్న మార్పులు వచ్చును. ఇంట వివాదములు తొలగిపోవును. స్త్రీలకు భర్త నుండి ఆదరణ లభించగలదు.

అక్టోబరు: ఈ మాసం మానసిక అశాంతి, ఆందోళనలు కలుగును. అకారణ వైరములు, శత్రుభయం, ఇంటియందు అనారోగ్యములు కలుగును. తలచిన పనులన్నియు వాయిదాపడును. వ్యాపారమందు నష్టాలు వచ్చును. ఇన్ని ప్రతికూల పరిస్థితులలోనూ పిల్లలకు మంచి విజయములు సాధించెదరు. రాజకీయ నాయకులకు అనుచరుల నుండియే విమర్శలు ఎదురగును. కోర్టు వ్యవహారాలు వాయిదా వేసుకొనవలెను. ప్రయాణాల యందు జాగ్రత్త పాటించవలెను. విద్యార్థులు కష్టించి చదవవలెను. గత నెల కంటే చికాకులుగా ఉండును.

నవంబరు: ఈనెల కూడా అనుకూలంగా లేదు. భార్యాభర్తల మధ్య వివాదములు చెలరేగును. ఆరోగ్యపరిస్థితి కూడా సామాన్యముగా ఉన్నది. దుర్వార్తలు వినవలసి వచ్చును. విద్యార్థులు కష్టించిననూ ఫలితములు సామాన్యముగా ఉండును. ఋణదాతల నుండి మాట పడవలసివచ్చును. తరచు దూరప్రయాణములు చేయవలసి వచ్చును. అకారణంగా ఆరోగ్యంపై ప్రభావం పడును. అనూహ్యంగా స్థానచలనములు సంభవించగలవు. ధరలు నిలకడగా ఉండును.

డిసెంబరు: గతమాసంకంటె వెసులుబాటుగా ఉండును. పూర్వార్థము సామాన్యంగా ఉన్ననూ 5, 6 తేదీల నుండి క్రమంగా అన్ని రంగములలోనూ ఆశాజనకంగా ఉండును. వివాదాలుతగ్గుముఖం పట్టును. వ్యాపారస్థులకు అభివృద్ధిగా ఉండును. అయితే భాగ స్వాములతో తలనొప్పులు వచ్చును. అపవాదులు, శారీరక శ్రమ పెరుగును. ద్వితీయార్థంలో ధనలాభం, ఉద్యోగులకుపదోన్నతులు లభించగలవు.

జనవరి: ఈమాసం చిన్నచిన్న ఆరోగ్యసమస్యలు ఏర్పడగలవు. కుటుంబంనందు వివాదాలు జరుగును. వ్యాపారులకు అంతంత మాత్రంగా వుండును. విద్యార్థులు శ్రద్ధగా చదవవలసిన పరిస్థితి. వాహనం నడిపేవారు జాగ్రత్త పాటించవలెను. పూర్వార్థం ఉద్యోగస్థులకు అనుకూలం, ఉత్తరార్థంలో కొన్ని చికాకులు ఏర్పడును.

ఫిబ్రవరి: గతనెలకంటేఅనుకూలంగా వుండును. వివాదాలుక్రమంగా తగ్గుముఖం పట్టును. ఉద్యోగస్థులు, అధికారములో వున్నవారు వివాదములో చిక్కుకొందురు. రాజకీయ నాయకులకు వ్యతిరేకత, రైతులు, సామాన్యులు ఆరోగ్య విషయంలో జాగ్రత్త పడవలెను. పంటల కారణంగా అధిక శ్రమ చేయవలసి వచ్చును. వ్యాపారులకు అనుకూలంగా వుండును. స్త్రీలకు సౌఖ్యవంతమైన మాసము. విద్యార్థులకు అనుకూలమైన కాలం.

మార్చి: ఈ నెల పూర్వార్థం కంటే ఉత్తరార్థం అనుకూలంగా వుండును. ఉద్యోగులకు సామాన్యంగా వున్నది. ఉత్తరార్థం అధికశ్రమ, వృథాఖర్చులు జరుగును. వ్యాపారులకు లాభదాయకంగా లేదు. విద్యార్థులు కష్టపడవలెను. రైతులు గతమాసంకంటే సుఖపడుదురు. కళాకారులకు,పారిశ్రామికవేత్తలకు అధిక లాభాలు. రాజకీయ నాయకులు ఈమాసం కూడా ప్రజలకు దూరంగా వుండుట మంచిది. వ్యాపారులు తక్కువ మొత్తంలో వ్యాపారం చేయవలెను. కొత్త కార్యక్రమములు ప్రారంభించుటకు అనుకూలమైన కాలం కాదు.



2. వృషభరాశిఫలం

కృత్తిక: 2,3,4 పాదములు
రోహిణి: 1,2,3,4 పా॥ మృగశిర: 1,2 పా॥

ఆదాయం	8	వ్యయం	8
రాజపూజ్యం	6	అవమానం	6

ఈ రాశి వారికి గురుడు వత్సరాది ప్రారంభము నుండి జూలై 5 వరకు ద్వితీయ మందు సువర్ణమూర్తిగా ఉండగా తదాది తృతీయ మందు లోహ మూర్తియై ఉన్నాడు. శని వత్సరాది 23 జూలై వరకు జన్మమందు తామ్రమూర్తిగా ఉండి అనంతరం సంవత్సరం చివరివరకుద్వితీయమందు రజితమూర్తిగా శుభదాయకుడు అగుచున్నాడు. రాహు కేతువులు జనవరి నుండి ఫిబ్రవరి 17 వరకు క్రమంగా ద్వితీయ, అష్టమముల యందు తామ్రమూర్తులుగా ఉన్నప్పటికీ తదాది వత్సరాంతము జన్మ సప్తమముల యందు పాపఫలదాయకుడు.

రవ్యాదుల బలము, గురు, శని, రాహుకేతువుల మూర్తిమంత బలవిచారణ చేయగా జూలై వరకు గురుడు శుభప్రదుడై ఉన్నప్పటికి ఉత్తరార్ధం బలహీనుడై ఉన్నకారణంగా ఆలోచనలో ఉన్న గృహ నిర్మాణాదులు జూలైలోపుపూర్తి కావించు కొనవలెను. ఫైనాన్స్ వ్యాపారం చేయువారికి పూర్వార్ధం సంపూర్ణ అనుకూలంగా ఉన్నందున మంచి వ్యాపారం చేయవచ్చును. ఉపాధ్యాయ వృత్తిలోని వారికి అనుకూలకాలం. ఉత్తరార్ధం సోదరులతో మనస్పర్థలు, కోర్టువ్యవహారం నడుప వలసి వచ్చిననూ స్థితిరీత్యా ఉచ్చకారణంగా సానుకూలంగా ఫలితాలు రాగలవు. ఆధ్యాత్మికపరంగా ఈ సంవత్సరం మంచిఫలితములు కలుగును. విద్యార్థులు పూర్వార్ధము సంపూర్ణం గాను, ఉత్తరార్ధం సంతృప్తి గాను విజయం సాధించెదరు. అదేవిధంగా శని పూర్వార్ధం శరీరశ్రమ, అనారోగ్యములు చేసిననూ వ్యయము. అకారణ వైరములు కలుగును. ఫ్యాక్టరీలు నిర్వహించువారికి, వాటియందు పని చేయు వారికి ఉత్తరార్ధం సంతృప్తికరంగా ఉండును.

రాహు కేతువుల సంచారం వలన అనారోగ్యము, స్థానచలనములు కలుగు చున్నవి. అనవసర ప్రయాణములు కలుగును. స్త్రీలకు సామాన్య మైన సంవత్సరం. గత సంవత్సరం కంటె కొన్ని సమస్యలు తీరి కొద్ది ప్రశాంతత కలుగును.

ఏప్రియల్: ఈ మాసము శుభకరమైన మాసము. విద్యార్థులు మంచి ఫలితములు సాధించెదరు. అవివాహితులకు వివాహకాలం. వ్యాపారులకు మిక్కిలి లాభ సాటిగా జరుగును. ఉద్యోగులకు స్థానచలనం వంటివి సంభవించగలదు. అదే సమయములో ఆరోగ్యంపై జాగ్రత్త పాటించవలెను.

మే: ఈ నెల శుభాశుభ మిశ్రమముగా ఉండును. పూర్వార్ధమంతయూ యత్న కార్య భంగం, వృధా ప్రయాణములు, ధనవ్యయం, రక్త సంబంధమైన అనారోగ్యములు కల్గును. చికాకులు, కోపము పెరుగును. వ్యాపారులకు నిదానంగా క్రయ, విక్రయములు జరుగును. విద్యార్థులకు తమ ప్రయత్నములను సాధించుకొనెదురు. అంత్యమున బంధుమిత్రుల సమాగమం వల్ల తాత్కాలికంగా సమస్యలు వీడి ఆనందదాయకంగా పూర్తగును.

జూన్: గత నెల కంటే కొద్దిగా వెసులుబాటు కలుగును. విద్యార్థులకు ఆశించిన ఫలితాలు సిద్ధించును. రాజకీయ నాయకులకు, అనుకూలమైన కాలం, కర్షకులకు వ్యవసాయ రంగ మునకు సంబంధించిన వారికి సంతృప్తికరంగానూ, లాభదాయకంగాను ఉండును. కొద్దిగా శ్రమపడిన ఆశించిన కార్యక్రమాలు జయప్రదమగును. వివాదాలకుదూరంగా ఉండవలెను.

జూలై: ఈమాసం శుభాశుభ మిశ్రమంగా ఉన్నది. అనారోగ్యములు తగ్గుముఖం పట్టును. ఆర్థిక పరిస్థితి మెరుగవును. కుటుంబ సభ్యుల కలయిక సంతోష వాతావరణం ఏర్పడును. సంఘములో గౌరవ ప్రతిష్టలు పెరుగును. వివాహ శుభ కార్యక్రమాలు, ఉద్యోగుల పదోన్నతలు, వ్యాపారులకు అధిక లాభము వచ్చును.

ఆగష్టు: ఈ నెలలో ప్రారంభమున చిక్కులు తప్పవు. ఆర్థికంగాను, ఆరోగ్య రీత్యాను ఇబ్బందులు ఎదురగును. ఉత్తరార్థం శుభమూలకముగా ధన వ్యయం జరుగును. విద్యార్థులు తాము ఆశించిన మేరకు ఫలితములు సాధించెదరు. ఉత్తరార్థం స్థిరాస్తులు కొనుగోలు చేయుటకు అవకాశములు ఉన్నవి. పూర్వార్థంలో అనవసరవ్యయం, అకాలభోజనం, త్రిప్పుట, మానసికంగా, చికాకులు ఏర్పడును.

సెప్టెంబరు: ఈ మాసం చాలా యోగవంతమైన కాలము. ఎటువంటి ఒడిదుడుకులు ఉండవు. చాలాకాలం నుండి తీరని సమస్యలన్నీ తీరిపోవుట వలన మనస్సు ప్రశాంతంగా ఉండును. పుణ్యక్షేత్రాలు సందర్శన చేసెదరు. విద్యార్థులు ఉత్తమ ఫలితములు పొందెదరు. వ్యాపారులకు లాభము పెరుగుట వలన సంతృప్తి పొందెదరు. చేసిన ప్రయత్నముల న్నియు సఫలమగును.

అక్టోబరు: ఈ నెల గత నెలవలే కాక కొన్ని చికాకులతో ఏర్పడిన శత్రుబాధ, అనారోగ్యములు తిరిగి ప్రారంభమగును. అలా అని చింతించవలసిన పనిలేదు. తాత్కాలికంగా ఇక మిగిలిన వ్యవహారముల అన్నిటి యందు విజయం సాధించెదరు. వ్యాపారం అభివృద్ధి దిశలో పయనించును. విద్యార్థులు కూడా అధిక ఫలితములు సాధించెదరు. క్రీడాకారులకు గుర్తింపు, అప్పు చేయవలసి వచ్చును.

నవంబరు: ఈమాసంలో వివాదాలు, తగాదాలు కొనసాగుచున్నను మిగిలిన వ్యవహారములన్నియూ నడచిపోవు చుండును. ఆర్థికముగా ఇబ్బందులు ప్రారంభమగును. అవివాహితులకు వివాహప్రయత్నాలు సఫలమగును. ఋణం చేయుట మరియు వెంటనే ఋణవిముక్తులవుట జరుగును. వ్యాపారులకు ద్వితీయార్థం అనుకూలం. రాజకీయ నాయకులకు పదవీ భంగములు ఏర్పడును.

డిసెంబరు: ఈ మాసము వ్యాపారులకు లాభదాయకం. రాజకీయ నాయకులకు గత నెల యొక్క పరిస్థితులు దాటి ప్రత్యేక స్థితిని పొందెదరు. సంసారమున ఇబ్బందులు అదే విధముగా ఉండును. అకాల భోజనం, వృధా ప్రయాణములతో మానసిక అశాంతి కలుగును. చివరలో ధనలాభము కలుగును. ఆర్థిక ఇబ్బందుల నుండి కొంత ఉపశమనం లభించ గలదు. పేరు బాగానే వచ్చిన ఆదాయం సామాన్యంగా ఉండును. ఋణము తీర్చెదరు.

జనవరి: ఉద్యోగులకు కష్టకాలం. స్థలమార్పులు, అనవసర ప్రయాణాలు కల్గును. శిరోవేదనములు కలుగును. రాజకీయ నాయకులకు ఉత్తరార్థం ప్రతిపక్షం వారిచే ఆరోపణలు, మిత్రులు వెన్నుపోటు తీసే అవకాశములు ఉన్నందున జాగ్రత్తగా ఉండుటమంచిది. ఋణబాధలు పీడించును. ఆర్థిక సమస్యలు ఉత్పన్నమగును. వ్యాపారులు కూడా స్వల్ప మొత్తంతో నడిపించుట క్షేమము. విద్యార్థులు శ్రమించిన ఫలితం, అవివాహితులకు వివాహ సూచనలు కలుగుచున్నవి.

ఫిబ్రవరి: ప్రభుత్వ ఉద్యోగులక్కు కొంత వెసులుబాటు కలుగును. వివాదములకు దూరముగా ఉండవలెను. రాజకీయ నాయకులకు పూర్వార్థము కన్నా ఉత్తరార్థం కొంత ప్రశాంతముగా ఉండును. ప్రైవేట్ ఉద్యోగులకు లాభదాయం ఉండును. ఇంటి యందు సమస్యలు ఆఖరి వారంలో తీరును. ఆరోగ్య సమస్యలు, మాట పట్టింపులు అన్నియు తొలగిపోవును. వ్యాపారులకు, విద్యార్థులకు ఆరోగ్య సంవత్సరకాలంగా వారివారిరంగాలలో నెమ్మదిగా ఉండును. యంత్రాగారాలలో పనిచేయువారు శ్రద్ధగా ఉండవలెను.

మార్చి: రాజకీయ నాయకులకు స్వేచ్ఛ లభించగలదు. వివాదాలకు దూరముగా ఉండగలరు. ఉద్యోగులు తాము ఆశించిన రీతిలో సంతృప్తికరముగా ఉండెదరు. ఉత్తరార్థం వ్యాపారులకు పరిస్థితి క్షీణింపుగా వుండును. సామాన్యులందరికి ఆరోగ్య సమస్యలు ప్రారంభమగును. విద్యార్థులకు మంచికాలం. రైతులు కూడా ఆనందదాయకంగా ఉందురు. బ్యాంకింగ్ రంగ సంస్థలకు లాభదాయకముగా ఉన్నది. స్త్రీలకు సౌఖ్యకరమైన మాసం.



3. మిధునరాశిఫలం

మృగశిర: 3, 4 పాదములు
ఆరుద్ర: 1, 2, 3, 4 పా॥ పునర్వసు: 1, 2, 3 పా॥

ఆదాయం	11	వ్యయం	5
రాజపూజ్యం	2	అవమానం	2

ఈ రాశివారికి గురుడు అంగ్ల సంవత్సరాది నుండి జూలై 5 వరకు జన్మస్థాన మందు తామ్రమూర్తిగా తదాది వత్సరాంతము ద్వితీయము సువర్ణమూర్తిగా శుభ ఫలదాత కానున్నాడు. శని జూలై 23 వరకు వ్యయమందు రజితమూర్తి అయి ఉండగా తదాది సంవత్సరం ఆఖర వరకు జన్మమందు లోహమూర్తి మరియు రాహు కేతువులు క్రమంగా జన్మ సప్తమ స్థానములలో రజితమూర్తులుగా ఫిబ్రవరి 17 వరకు, అనంతరం వత్సరాంతం వ్యయ, రిపు స్థానములలో సువర్ణమూర్తులుగా ఫలదాయకము అగుచున్నారు.


ఈ విధంగా విచారించి పరిశీలించగా గురుడు సంవత్సరం అంతయూ శుభకరుడైనందువలన ప్రారంభించిన ప్రతిపనీ నిరాటంకంగా కొనసాగుచుండును. ఎంతో కాలం నుండి ఎదురుచూచుచున్న వ్యవహారములు సఫలీకృతమగును. అయితే స్థితిరీత్యా జూలై 5 వరకు జన్మమందు ఉన్నందువలన మానసిక చికాకులు కలుగుచుండును. ఆత్మీయులకు సంబంధించిన వార్తలు బాధను కలుగజేయును. ఇదే సమయంలో శని వ్యయమందు ఉన్నందువలన అనవసర వ్యయము కలుగు చుండును ఉత్తరార్ధములో చికాకులు తగినప్పటికి గురుని స్థితి వలన అన్ని వ్యవహా రములు సాఫీగా కొనసాగును. విద్యార్థులకు అనుకూల సంవత్సరం కొంచెంకష్టించిన అధిక ఫలితాలు సంపాదించవచ్చును. రాహుకేతు సంచారం కూడా సామాన్యంగా ఉండుట వలన చిన్న చిన్న అనారోగ్యములు కలుగుచుండును. నిత్యము దైవానుగ్రహముకై ప్రార్థించవలెను రాజకీయ నాయకులకు జూలై తర్వాత ఊహించనిరీతిలో పదవులు లభించగలవు బోధనా వృత్తిలోని వారికి సంతృప్తికరంగా ఉండును. జూలై నెల తరువాత ఏలినాటి శని ద్వితీయభాగం ప్రారంభమగుచున్నందు వలన మరియు లోహమూర్తి అయినందు వలన కొన్ని చికాకులు కలుగుచుండును. ఫ్యాక్టరీలలో పనిచేయు వారు నిర్వహించు వారు జాగ్రత్తను పాటించవలెను మొత్తమ్మీద ఈ సంవత్సరం ఆశాజనకంగాలేదని విచారించవలసినపనిలేదు. స్త్రీలకు భర్తలోసఖ్యతగా ఉండుటకు ప్రయత్నించవలసివచ్చును. ఉద్యోగినులకు ఆవాంఛితబదిలీలు జరుగగలవు.

ఏప్రియల్: ఈమాసం యత్నకార్యసిద్ధి. అనుకూలమైన కాలం ధనము వచ్చును వ్యాపారులకు రాబడిబాగానేఉండును. భూసంబంధమైన వ్యవహారాలు అమ్మకంతో పూర్తగును. విద్యార్థులకు అనుకూలం స్త్రీలు భర్త యొక్క అభిమానం పొందగలరు. వ్యవసాయ రంగమునకు చెందిన అధికారులు అధికశ్రమ పొందెదరు.

మే: ఈ నెల గ్రహస్థితులన్నీ పూర్వార్ధము వ్యయస్థానమందు సంచరించుచున్నవి కావు పూర్వ పక్షము ఇబ్బందులు తప్పవు. వృధావ్యయం, తిప్పట, అలసట కలుగుచుండును. స్థిరాస్తులు కొన్ని అమ్మకం జరుగును నూతన వ్యక్తులలో పరిచయాలు, వ్యాపారులు శ్రమకు తగిన ఫలితం సంపాదించలేరు.

జూన్: గతనెలకంటె అనుకూలంగా ఉన్నది. ఆర్థిక వ్యవహారములలో ఇబ్బందులు తొలగిపోవును. మెల్లగా ఆరోగ్యస్థితి కూడా కుదుటపడును. ప్రయత్నించిన కార్యములు ఖర్చు వలన పూర్తి అగును. విద్యార్థులకు మంచి ఫలితములు లభించగలవు. ఇంటియందు చిన్న చిన్న వివాదములు జరుగుచుండును

జూలై: ఈమాసం అన్ని రంగాలలోను జయం ప్రాప్తమగును. ఆర్థికంగా అభివృద్ధి. భూములు కొనుగోలు చేసెదరు. అవివాహితులకు కొంత కాలం ఎదురు చూడవలెను.. వ్యాపారులు క్రమంగా పుంజుకొనెదరు. రాజకీయ నాయకులకు సామాన్యం. ఉద్యోగులు తమ వృత్తియందు మార్పు చెందరు. రైతులకు సంతృప్తి.
ఆగష్టు: ఈనెల యందు ఆర్థికపరిస్థితి ఆశాజనకం, ఇంటి యందు సమస్యలతో మనసు చికాకుగా ఉండును. కోర్టు వ్యవహారాలకు దూరంగా ఉండవలెను. శత్రు భయం కలుగును. సోదరులతో వివాదాలు జరుగును. ఉద్యోగస్థులు పై అధికారుల నుండి అపవాదులు ఎదురగును. సంతోష సమాచారం వినెదరు. ఇంటి యందు వివాహాదిశుభకార్యాలుజరుగును. వ్యాపారులకుశుభాశుభంగా ఉండును.
సెప్టెంబరు: మాసారంభంలో కొన్నిచికాకులు కల్గును. సోదరులతో వివాదములు. పైఅధికారులతో మాటతేడాలు, సంతానమునకు సంబంధించిన వ్యవహారములు సంతృప్తికరంగాఉండును. ధనవ్యయం, వ్యాపారులకు లాభములు అధికముగా వచ్చును. ఉద్యోగస్థులు వృత్తియందు సంతృప్తిని, గుర్తింపును పొందెదరు.
అక్టోబరు: ఈ నెల అంతయు చాలా శుభప్రదముగా జరుగును. ప్రయత్నించిన కార్యములన్నియు నిర్విఘ్నముగా కొనసాగును. సంఘంలో గుర్తింపు లభించును. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉండును. వివాహ ప్రయత్నములు సఫలమగును. స్థిరాస్తులు సమకూర్చుకొను ప్రయత్నములు విజయవంతమగుటను. సంతానార్థులకు సంతానం కలుగును. నిరుద్యోగులకు అనుకూలమైన వర్తమానములు లభించును. ప్రభుత్వోద్యోగులకు పదోన్న తులు లభించగలవు.
నవంబరు: ఈ మాసమున ఉత్తరార్థం ఋణబాధలు, స్థానచలనము కలుగును ఆరోగ్య స్థితి యందు కూడా మార్పు ఉండును. పూర్వార్థము మాత్రం యత్న కార్యసిద్ధి. వ్యాపారులకు లాభదాయకంగా ఉండును. ఆత్మీయులతో అభిప్రాయ బేధములు వచ్చును. సంతానమునకు స్థిరత్వం లభించగలదు. తండ్రి ఆరోగ్యం ఆందోళన కలిగించును. భూమి వ్యవహారాలు అనుకూలంగా ఉండును.
డిసెంబరు: ఈ నెల శుభాశుభమిశ్రమంగా ఉండును. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురగును. అకారణంగా అప్పులు చేయవలసి వచ్చును. వ్యాపారులకు స్థిరమైన వ్యాపారం జరుగదు. భాగస్వాములతో జాగ్రత్తగా వ్యవహరించవలెను. స్త్రీలకు సంసారమున కలతలు ఏర్పడును. విద్యార్థులకు శుభపరిణామాలు కలుగును. సంతానమునకు మంచిమార్కులు లభించుటవలన సంతోషకరంగా ఉండును. దూర ప్రాంతముల నుండి శుభవర్తమానములు వచ్చును.
జనవరి: పూర్వార్థము అధికారులకు పై నుండి వత్తిడులు పెరుగును. ఉద్యోగులకు స్థలమార్పులు సంభవించును. ఆరోగ్య విషయములలో కూడా వైద్య సహకారం తీసుకొనవలసి వచ్చును. వ్యాపారులకు సామాన్యముగా ఉన్నది. అవివాహితులకు వివాహ ప్రయత్నములు సఫలమగును. విద్యార్థులకు అనుకూలమైన కాలము. భాగస్వామ్య వ్యాపారులు భాగస్థులతో మెలకువ వహించవలెను. కళాకారులకు లాభదాయకముగా ఉన్నది.
ఫిబ్రవరి: ఈ మాసం కూడా అధికారులకు, ఉద్యోగులకు, రాజకీయ నాయకులకు ఇబ్బందికర కాలము. అపవాదులు సంభవించును. స్థానచలనములు సంభవించగలవు. ఋణబాధలు, శత్రువుల నుండి బెదిరింపులు ఎదురగును. తద్వారా ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఎదురగును. ఆదాయ మార్గములు అన్వేషించవలసిన పరిస్థితి ఏర్పడును. అవివాహితులకు శుభసూచకము. చివరి వారంలో మాత్రం ఇంటి యందు తగాదాలు జరుగును.
మార్చి: ఉత్తరార్థం నుండి ఉద్యోగులకు, అధికారులకు గత నెలల పరిస్థితి నుండి కుదుటపడుదురు. రాజకీయ నాయకులకు కూడా వెసులుబాటు లభించగలదు. వ్యాపారులు మాత్రం వారి పరిస్థితి కొద్ది భయంకర స్థితి ఏర్పడును. పెట్టుబడులు కంటే అధికశ్రమ. నష్టములు కలుగును. ఎవ్వరినీ నమ్మవలదు. విద్యార్థులు మంచి ఫలితములు సాధించెదరు. రైతులకు మంచి అనుకూలమైన కాలం. పంటలు సంతృప్తికరంగా ఉండును. స్త్రీలకు అనుకూలమైన కాలము.



4. కర్కాటకరాశి ఫలం

పునర్వసు: 4 పాదం
పుష్యమి: 1,2,3,4 పా॥ ఆశ్లేష: 1,2,3,4 పా॥

ఆదాయం	8	వ్యయం	14
రాజపూజ్యం	5	అవమానం	2

ఈ రాశివారికి గురుడు వత్సరాది నుండి జూలై 5 వరకు వ్యయస్థాన మందు రజితమూర్తి. తదాది డిసెంబరు అంతం వరకు జన్మమందు తామ్రమూర్తి. శని జనవరి 1, 2002 లగాయితు జూలై 23 వరకు లాభస్థానములో సువర్ణమూర్తి గాను, తదాది సంవత్సరాంతం వ్యయమందు తామ్రమూర్తి మరియు రాహు కేతువులు ఫిబ్రవరి 17వరకు వ్యయ షష్ఠములలో సువర్ణమూర్తులుగాను, తదాది వత్సరాంతం లాభపంచమరలలో తామ్రమూర్తులుగాను ఉందురు.

ఈ రకమైన విచాణ వలన గురు, శనులు పూర్వార్థము అనుకూలముగాను, తరువాత మిశ్రమముగాను, రాహుకేతువులు ఫిబ్రవరి వరకు శుభులుగాను, తరువాత పాపులుగాను కలరు. అందువల్ల ఈ సంవత్సరం శుభాశుభ మిశ్రమముగా ఉండును. జూలై నెలాఖరు వరకు అన్ని కార్యములు అన్ని కార్యములు విజయవంతముగా పూర్తి అగును. కోర్టు వ్యవహారములలో అనుకూల తీర్పులు వచ్చును. భూ, గృహములు కొనుటకు మంచి తరుణము. ఫిబ్రవరి తరువాత అనుకోని రీతిలో స్థల మార్పులు సంభవించగలవు. వైద్యుల సలహా స్వీకరించవలసి వచ్చును. వృధా వ్యయము, జూలై తర్వాత గురుడు జన్మమందు మరియు ఏలినాటి శని ప్రారంభం. ఆకస్మికంగా చిక్కులు ఏర్పడటం, మానసిక అశాంతి కలుగును. శని, గురులకు శాంతులు చేయించుట వలన కొద్దిగాశమించును. రైతులకు పూర్వార్థం సంతృప్తికరమైన పంట పండును. ఉత్తరార్థంఖర్చు ఎక్కువ చేయువలసివచ్చును. విద్యార్థులు మంచి ఫలితములు సాధించెదరు. వర్తకులకు సామాన్యంగా ఉన్నది. కార్మికులకు వృత్తియందభివృద్ధి లభించగలదు. శత్రువులపై విజయం సాధించగలరు. రాజకీయ నాయ కులు జాగ్రత్తగా ఉండవలెను. అనుకోని సంఘటనలు పదవీ గండమును కలిగిం చ గలవు. అవివాహితులకు జూలై తర్వాత చేయు ప్రయత్నములు సఫలం కాగలవు. స్త్రీలు భర్త అనురాగమునకు పాత్రులు కాగలరు. ఎంతో కాలం నుండి ఉన్న సమస్యలు ఈ సంవత్సరం పూర్వార్థము తొలగిపోగలవు. సంతానమునకు ఆరోగ్య సమస్యలు, కలుగగలవు.

ఏప్రియల్: ఈమాసం సంపూర్ణంగా అనుకూలంగాఉన్నది. ఉద్యోగులు పదోన్నతి పొందెదరు. నిరుద్యోగులకు వారి ప్రయత్నములు సఫలమగును. అదేవిధముగా అవివాహితులకు పెండ్లి కుదురును. వ్యాపారులు కొత్తరకాలైన వస్తువులు ప్రవేశపెట్టుట వలన ఆదాయం బాగుగా ఉండును. సంఘమందు గౌరవం పెరుగును.

మే: ఈ నెల అంతయూ విజయవంతముగా ఉండును. ఏ పని ప్రారంభించినను జయకరంగా ఉండును. యత్నకార్యసిద్ధి, ధనలాభం, పెద్దవ్యక్తులతో పరిచయాలు పెరుగును. స్థిరచరాస్తులు పెంచుకొనెదరు. ఆకస్మికంగా పూర్వపు మొండి బాకీలు వసూలగును. ఉద్యోగులకు, రాజకీయనాయకులకు పదోన్నతులు లభించగలవు. స్త్రీలకు సంతోషమైనకాలం. భర్తనుండి సహకారం, ఆదరణలు లభించగలదు.

జూన్: గత మాసం కంటే జయకరంగా ఉండును. పూర్వార్థం నిరాటంకంగా జరిగిపోయిన వ్యవహారాలు, ఉత్తరార్థంలో ఇబ్బందులు ఇర్పులలోను, ఆలస్యంగాను పూర్తి అగును. భూమికి సంబంధించిన వ్యవహారాలు నష్టం కలిగించును. ఆర్థికముగా ఎటువంటి ఇబ్బందులు ఉండవు. సుఖసంతోషములలో గడుచును.

జూలై: ఈ మాసం శుభాశుభ మిశ్రమంగా ఉండును. ఆరోగ్యరీత్యా ఆర్థికంగా వ్యయం, బంధువుల సహకారం, ఆర్థిక పరిస్థితి మరింత క్షీణించే ధనసహాయానికై ఎదురుచూడవలెను. వ్యాపారంలో లాభనష్టాలు సమానం, విద్యార్థులకు చదువు మందకొడిగా సాగును. స్త్రీలకు, కళాకారులకు వృత్తి యందు గుర్తింపు.

ఆగష్టు: ఈ మాసంలో ఆరోగ్యంకొద్దిగా స్థిమితపడినప్పటికీ ఇంకనూ ఇబ్బందులు ఏర్పడును. ఆర్థికముగా కొంత వెసులుబాటు లభించగలదు. యత్నకార్య సిద్ధి, వ్యాపారులకు లాభదాయకం, ఉద్యోగులకు పూర్వార్థం ఆర్థికంగాను, ఉత్తరార్థం వ్యవహారం రీత్యాజయమగును. కోర్టువ్యవహారాలు అనుకూలం గా జరుగును.

సెప్టెంబరు: ఈ మాసమంతయు సుఖముగా ఉండును. గత కొన్ని రోజుల నుండి పడు చున్నటువంటి ఇబ్బందులు తొలగిపోవును. మనసునకు ఉల్లాసము పెరుగును. ఆర్థికస్థితి మెరుగగుటచే ఋణబాధలు తీరి ప్రశాంతముగా ఉండును. వ్యాపారులకు మాత్రం సగటుగా ఉండును. రైతులకుపంట సమృద్ధిగా ఉండును. విద్యార్థులకు పట్టుదల కలిగి ఉండవలెను, శుభఫలితములు.

అక్టోబరు: ఈ మాసము కూడా అనుకూలముగానే ఉండును. కానీ వివాదములు జరు గుచుండును. సోదరులతో వాగ్వివాదాలు జరుగును. ఇంటియందు శుభకార్యసందర్భం వచ్చును. కొన్ని చికాకులు కలుగును. రాజకీయనాయకులు జాగ్రత్తగా వ్యవహరించవలెను. ప్రయాణాదుల యందు జాగ్రత్త వహించవలెను. విద్యార్థులు శ్రమించవలెను. వ్యాపారు లకు సామాన్యంగా నున్నది. ఎక్కువ పెట్టుబడుల వలన ఇబ్బందులు ఎదురగును.

నవంబరు: ఈ మాసమున పూర్వార్థము చికాకులు కలిగిననూ, ఉత్తరార్థం అనుకూలంగా ఉన్నది. ఉద్యోగులకు పై అధికారుల నుండి ఇబ్బందులు ఎదురగును. స్థాన చలనములు కూడా సంభవించవచ్చును. ఇంటియందు సుఖముగా ఉండును. అలంకరణ వస్తువులు కొనుగోలు చేయుదురు. అకాల భోజనము, త్రిప్పట కలుగును. ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు కలుగవు. సోదరుల మధ్య వివాదాలు తొలగిపోవును. వివాహ ప్రయత్నం సిద్ధించును. సంతోషమునకు జీవనాధారం లభించగలదు.

డిసెంబరు: ఈ నెల అంతా ఆనందదాయకంగా ఉండును. యత్నకార్యసిద్ధితో పాటు చాలా కాలం నుండి ఆగిపోయిన పనులు సక్రమంగా పూర్తి అగును. అన్ని రంగముల వారికి ఆర్థికంగా అభివృద్ధి కలుగును. అందరితో వివాదములు సమసిపోవును. కోర్టు వ్యవహారములు అనుకూలంగా ముగియును. మాస్యాంతమున శుభవార్తా శ్రవణము చేయుదురు. పిల్లలు అభివృద్ధిలోనికి వచ్చెదరు. ఆరోగ్యమునకు నష్టం ఏమీ లేదు. కాని ప్రయాణాల యందు జాగ్రత్త అవసరం.

జనవరి: అధికారులకు పైవారినుండి ఒత్తిడులుపెరుగును. పూర్వార్థము కొంత వ్యతిరేకంగా ఉండును. ఉత్తరార్థం పరిస్థితులు అనుకూలంగా మారును. భూములు కొనుగోలు చేయుదురు. విద్యార్థులు శ్రమించిన మంచి ఫలితములు ఉండగలవు. వ్యాపారులకుమొదటివారంలో లాభదాయకంగా ఉన్ననూ, తరువాత ఇబ్బందులు,. ప్రసవ సమయమందున్న స్త్రీలకు ఆడ శిశువులు జన్మించును.

ఫిబ్రవరి: అధికారులకు వేధింపులు తగ్గును. రాజకీయ నాయకులకు కూడా ప్రజా సమస్యల నుండి తీరిక లభించును. ఉత్తరార్థంలో మాత్రం ఆరోగ్య సమస్యలు కలుగును. ఔషధసేవ చేయవలసివచ్చును. రక్తసంబంధమైన వ్యాధులు సంభవించును. రైతులకు సంతృప్తికరమైన కాలము. పంటలు అనుకూలంగా ఉండును.

మార్చి: ఈనెల ప్రభుత్వోద్యోగులకు అకాల భోజనం, వృధా ప్రయాణములు, రాజకీయ నాయకులకు కూడా ఆరోగ్య సమస్యలు, ఇది పూర్వార్థ పరిస్థితి. అయితే ఉత్తరార్థం మాత్రం చాలా యోగదాయకమైన కాలము. రాజకీయ నాయకులకు పదవులు లభించగలవు. ఉద్యోగులకు పదోన్నతలు కలుగును. వ్యాపారులకు శుభాశుభమిశ్రమముగా ఉన్నది. కోర్టు వ్యవహారములకు దూరంగా ఉండుట మంచిది. మొదటి మూడు వారముల వరకు ఇంటి యందు శుభ కార్యక్రమములు జరుగుటకు అవకాశం ఉన్నది.



5.సింహరాశిఫలం

మఖ:1,2,3,4 పాదములు
పుబ్బ:1,2,3,4పా: ఉత్తర:1పాదం

ఆదాయం	11	వ్యయం	5
రాజపూజ్యం	1	అవమానం	5

వీరికి గురుడు వత్సరాది నుండి జూలై 5వరకు లాభస్థానమందు లోహ మూర్తిగాను, తదాది సంవత్సరాంతం వ్యయమంధు రజితమూర్తి

వత్సరాది శని దశమమందు లోహమూర్తిగా జూలై 23వరకు తదాది లాభ మందు సువర్ణమూర్తి. రాహుకేతువులు ఫిబ్రవరి 17వరకు లాభపంచములలో లోహమూర్తులు గాను, తరువాత దశమ, చతుర్థములలో రజిత.మూర్తులు.

ఈ విధమైన విచారణచేసి పరిశీలించగా జూలై 5వరకు గురుడు సామాన్య స్థితి వలన ఆశించినంత మేర•విజయం సాధించలేరు. అదే సమయంలో శని రాహువుల బలంకూడా లేనందున నిరాశావాదంలో ఉండవలసిన పరిస్థితి అయితే జూలై నెల అనంతరం గురుడు వ్యయస్థితి అయిననూ స్థితిరీత్యా బలవంతుడై నందున ధనంఖర్చు అయిననూ, ఉన్నత లక్ష్యములు నెరవేర్చుకొనుటకు, సత్కా ర్యముల కొరకు వినియోగ పడును. శని కూడా జూలై తర్వాత లాభస్థానములో బలంగా ఉన్నందున ఆకస్మిక ధన లాభం కలుగును. అనుకూల స్థానములకు స్థానచలనం, ఫ్యాక్టరీలు నిర్వహించు వారికి అధిక ఉత్పత్తి వల్ల లాభశాతం పెరుగును. అలాగే కార్మికులకు స్వతంత్ర జీవనం చేయు వారికి లాభకరమైన కాలము. రాహుకేతు సంచారము వలన మొదటి రెండు నెలలు కొన్ని చికాకులు ముఖ్యంగా•సంతాన కారణంగా ఉంటాయి. అయితే ఫిబ్రవరి తరువాత చేయు వృత్తి యందు అభివృద్ధి కనిపించును. వ్యాపారులకు మంచి లాభము కనిపిం చును. విద్యార్థులు మంచి ఫలితములు సాధిం చెదరు. అన్ని రంగముల వారికి అనుకూల కాలం. స్త్రీలు తమకు లభించు ప్రోత్సాహముతో ముందుకు పోవు దురు. భర్త పిల్లలతో ఆనందముగా కాలము గడచిపోవును.

ఏప్రియల్: పూర్వార్థం అనారోగ్యం కల్గును. వ్యాపారులకు లాభం స్వల్పంగా ఉండును. ఖర్చులు అధికమగును. విద్యార్థులు కూడా మంచి మార్కులు సంపా దించుకొనెదరు. ఇంటి మార్పులు చేయుదురు. ఇంజనీర్లకు, వైద్యులకు సంతృప్తిని కలుగజేయును.

మే: ఈ మాసమం తయు అనుకూలవంతమైన కాలము, చాలా కాలం నుండి ఆటంక పడుచున్న పనులతో పాటు కొత్త వ్యవహారములనియు సంతృప్తికరంగా పూర్తి అగును. వృత్తి యందు ప్రోత్సాహం, అభివృద్ధి లభించగలదు. ప్రభుత్వోద్యోగులకు పదోన్నతులు లభించగలవు. ప్రైవేటు ఉద్యోగులకు కూడా జీవితమున స్థిరత్వము లభించగలదు.

జూన్: ఈనెల కూడా అన్ని వ్యవహారములు అనుకూలముగానే కొనసాగును. కోర్టు వ్యవహారములు అనుకూలంగా తీర్పు వచ్చును. రాజకీయ నాయకులకు పై పదవులు లభించ గలవు. రైతులు నూతనముగా భూమిని కొనుగోలు చేయు దురు. స్త్రీ మూలకంగానూ, కళాకారులకు ధనం ఖర్చు అగును. ఆర్థికస్థితి ఆశించినరీతిలో ఉన్నందున ఒడిదుడుకులు ఏర్పడవు. అనూహ్యమైన ధనలాభం కల్గును. విద్యార్థులకు ప్రోత్సాహకరమైన మాసం. వ్యాపారులు అధిక లాభములు పొందెదరు.

జూలై: గత నెలల అంతటి ఉన్నతంగా లేకపోయిననూ ఎటువంటి ఆటంకములు ఉండవు. పూర్వార్ధం అనుకూలంగానే ఉన్నప్పటికి ఉత్తరార్ధం ఆరోగ్య విషయంలో జాగ్రత్త పాటించవలెను. స్త్రీలకు చాలా అనుకూలమైన కాలం. వారి ప్రయత్నము లన్నీ సఫలం అగును. విద్యార్థులు తమ తరగతిలో ప్రథముగా వచ్చెదరు.

ఆగష్టు: శుభాశుభ మిశ్రమముగా ఉండును. మాసారంభములో అధికమైన ఖర్చు అగును. అనవసర వ్యయం కానప్పటికి ఆదాయమునకు మించి ఖర్చులు ఉండుట వలన కొంత ఇబ్బందులుఎదురగును. వ్యాపారులకు మాసారంభములో ఇబ్బందులు కలిగినప్పటికి క్రమక్రమంగా ఆదాయం ఆశించిన రీతిలో ఉండును. విద్యార్థులు అన్ని విషయములలోనూ విజయం సాధించెదరు.

సెప్టెంబరు: ఆరోగ్య సమస్యలు మినహా ఎటువంటి ఇతర ఇబ్బందులు ఏర్పడవు. యత్న కార్యసిద్ధి, ఉద్యోగ విజయాలు సంభవించును. ఆర్థిక పరిస్థితి బాగా అభివృద్ధిలోనికి చేరుకొనును. వ్యాపారస్థులు లాభములు పొందెదరు. ప్రభుత్వ రంగం లోని సంస్థలతో ఒప్పందములు కుదురుట వలన వ్యాపారము అభివృద్ధి పొందును. విద్యార్థులుకు జయప్ర దంగా ఉండును

అక్టోబరు: ఈ మాసము కూడా శుభాశుభ మిశ్రమముగా ఉన్నది. వ్యవహారము నందు విజయము, ఆర్థికపరిస్థితి అనుకూలంగా ఉన్నప్పటికి శారీరక అనారోగ్యం వలన మనస్సు వికలం చెందును. రాజకీయనాయకులకు అనుచరుల నుండి వ్యతిరేకత ప్రారంభమగును. కళాకారులకు ఆశించినమేర ఆదాయం లభించదు. విద్యార్థులకు సఫలవంతమైన కాలం.

నవంబరు: ఈ మాసమునందు కొన్ని చిక్కులు ఎదుర్కొనక తప్పదు. ఇంటి యందు సమస్యలు, సోదరులతో వివాదములు, మొదలైన సంఘటనలలో మనస్సు వికలమగును. స్త్రీలకు కూడా సంసారంలో కలతలు వలన అశాంతి, అయితే ఉత్తరార్ధమున రాజకీయనాయకులకు కొద్ది వెసులుబాటు లభించగలదు.

డిసెంబరు: గత నెలకంటే కొంచెం మెరుగుగా ఉండును. అయితే వివాదములు సమసి పోవును. ఆర్థిక విషయములో హెచ్చు తగ్గులుగా ఉండును. భూవివాద ములు కొత్తగా ఏర్పడును. సంతానమునకు సంబంధించి శుభ వర్తమానములు లభించ గలవు. విద్యకు సంబంధించి మంచి విజయములు సాధించెదరు. వ్యాపారులకు ఆదాయంపెరుగును. స్త్రీలకు మానసిక అశాంతి కల్గును. రైతులకు పంటపై కొంత నష్టము కనిపిస్తున్నది.

జనవరి: ఈ నెల అన్ని విధములుగా యోగదాయకమైన కాలము. అధికారులకు పైవారి నుండి వత్తిడులు తగ్గుముఖం పట్టును. శత్రువులపై జయం లభించ గలదు. సాహసవంతమైన కార్యములు చేయుదురు. వ్యాపారులకు లాభదాయక మైన కాలము. నూతన వ్యాపారములు ప్రారంభించుటకు అనుకూలమైన కాలం. రైతులకు సంతోషదాయకముగా ఉండును. గృహములు కానీ, వాహనములు కానీ కొనుగోలు చేయుదురు.

ఫిబ్రవరి: అధికార హోదాలో ఉన్న వారికి ఈ మాసమంతయు చికాకులతో ఉండును. ఉద్యోగులకు అవాంఛిత స్థలమార్పులు సంభవించును. భూములు కొనుగోలు చేయు అవకాశములు కలవు. అయితే చివరివారంలో మాత్రం అనా రోగ్య సూచనలు కలవు. వ్యాపారులకు మొదటివారం అనుకూలంగా ఉన్నప్పటికి తరువాత కాలం కొంత నష్టములు కలుగచేయును. సన్నిహితులు సైతం వివాదములు కలుగచేయుదురు. రావలసిన బాకీలు వసూలు అగుట కష్టము.

మార్చి: గత మాసము కంటే కొంచెం చికాకులు ఎక్కువగును. ఉత్తరార్ధంలో అనారోగ్యములు కలుగును. మానసికముగానూ, శారీరకముగానూ కూడా శ్రమ కలుగును. వ్యాపారులకు చాలా గడ్డు కాలము. పూర్వార్ధము ఎలాగ ఉన్ననూ ఉత్తరార్ధం మాత్రం ఆందోళనకరముగా ఉండును. రాజకీయ నాయకులకు ప్రత్యర్థుల నుండే కాక స్వపక్షీయుల నుండి కూడా విమర్శలు ఎదురగును. ముఖ్యమైన బంధువుల ఆరోగ్యముపై ఆందోళన కలుగును. మాసాంతమున ఇంటి యందు శుభకార్యములు జరుగును.



6. కన్యారాశిఫలం

ఉత్తర: 2,3,4 పాదములు
హస్త: 1,2,3,4పా. చిత్త: 1,2పా

ఆదాయం	11	వ్యయం	5
రాజపూజ్యం	4	అవమానం	5

ఈ రాశి వారికి గురుడు వత్సరాది నుండి జూలై 5 వరకు రాజ్య స్థానమందు తామ్రమూర్తి. తదాది లాభస్థితిలో లోహమూర్తిగా ఉన్నాడు. శని ఆరంగ్ల వత్సరం నుండియే 23-7-02వరకు భాగ్యమందు సువర్ణమూర్తి తదాది వత్సరాంతం రాజ్యమందు రజితమూర్తి. రాహుకేతువులు ఫిబ్రవరి 17వరకు రాజ్య చతుర్థములలో సువర్ణమూర్తులుగా, తదాది వత్సరాంతం నవమ తృతీయములలో లోహమూర్తులు

ఈ విధమైన విచారణ చేసి పరిశీలించగా జూలై వరకు గురుడు రాజ్య స్థానమందు సామాన్యబలము కలిగి ఉన్నందున వృత్తి, ఉద్యోగస్థానముల నుండి బదిలీలు సంభవించును. వ్యవహారములందు సున్నితముగా వ్యవహరించవలెను. తదుపరి స్థితి రీత్యా లాభస్థానమైనా కోర్టు వివాదములు ఉన్న వారు వీలైనంత వరకు వాయిదాలు పొందుట మంచిది. ఉపాధ్యాయులు, మత ప్రచారకులకు అనుకూలమైన సంవత్సరం. శని మొత్తం సంవత్సరం అనుకూలుడుగా ఉన్నందున పారిశ్రామికవేత్తలకు, కార్మికులకు అనుకూలమైన సంవత్సరం, రైతులకు మొదటిపంట సంతృప్తికరంగానుండును. రాజకీయనాయకులకు ఈ సంవత్సరం అనుకూలమైన కాలం. ప్రజలతో సన్నిహిత సంబంధాలు పెరుగుటవలన వారి నుండి ఆదరాభిమానాలు లభించగలవు. ఆ విధంగా రాజకీయంగా ఉన్నతి పొందగలరు. ఉత్తరార్థం గురుడు పాపి అయినందువల్ల అనవసర వ్యయం. తల్లిదండ్రుల ఆరోగ్య విషయములో ఆలోచించవలసి వచ్చును. సంతానార్థులకు ఈ సం॥రం సంతానం కలుగగలదు.

ఏప్రియల్: అనారోగ్యం అధికముగా ఉండును. అయితే తలచిన పనులన్నియూ ఒడిదుడుకులు లేక సాఫీగా కొనసాగుచుండును. వివాహ ప్రయత్నములు సఫలమగును. వివాదములకు దూరంగా ఉండవలెను. న్యాయ స్థానములలో తీర్పు వీరికి అనుకూలంగా వచ్చునని చెప్పుటకు వీలులేదు. వీలయినచో తాత్కాలికంగా సలమార్పు చేసుకొనిన శుభం. శారీరక అనారోగ్యాలు చికాకు పెట్టును.

మే: ఆరోగ్య విషయములో అధిక శ్రద్ధ అవసరము తరచు వైద్య సలహా స్వీకరించవలెను. పూర్వార్థమున ఆర్థికముగా చికాకులు ఏర్పడినను ఉత్తరార్థములో మాత్రం ఎటువంటి ఇబ్బందులు ఉండవు. స్నేహితుల నుండి, బంధువుల నుండి ఆర్థికముగాను, మానసికం గాను ధైర్యం, సహకారములు లభించగలవు.

జూన్: ఈనెల అంతయూ ఆర్థికముగా వ్యవహారపరముగాను, జయముగా ఉండును. ఆకస్మిక ధనలాభం మరియు చాలా కాలం నుండి రావలసిన బాకీలు వసూలు అగుట వలన ఆర్థిక ఇబ్బందులు తొలగి పోవును. రైతులు పంట యందు శ్రద్ధ చూపిన అధిక లాభములు లభించగలవు. విద్యార్థులకు మంచి కాలము. నూతన విద్యల యందు ప్రవేశమునకు చేయుచున్న ప్రయత్నములు అనుకూల ఫలితములనిచ్చును. స్త్రీలు వృత్తి వలన పెరుగును. సహచరుల సహకారం లభించగలదు.

జూలై: యత్నించిన కార్యాలన్నియూ విజయవంతంగా పూర్తి అగును. అధికారులకు వృత్తియందు అభివృద్ధి ఉండుటచేత పై అధికారుల నుండి ప్రోత్సాహం లభించగలవు. విద్యార్థులకు కష్టించినకానీ ఫలితాలుండవు. స్త్రీలకు మాత్రం ఇక్కట్లు తప్పవు. భర్తతో అనుకూలంగా ఉన్నప్పటికీ ఇంటియందు ప్రశాంతత తగును.

ఆగష్టు: ఈనెల నుండి కొన్ని ఇబ్బందులు ప్రారంభమగును. వృత్తి యందు చేయు చిన్న చిన్న పొరపాట్ల వలన పై అధికారుల నుండి మాటలు పడవలసి వచ్చును. రాజకీయ నాయకుల సహకారం లభించిన కానీ కార్యక్రమములు పూర్తి కావు. ధనం ఖర్చుచేయవలసివచ్చును. స్త్రీలకు ఆరోగ్యవిషయంలో వైద్యసహకారం అవసరమగును. శారీరకంగానూ, మానసికంగానూ బాధలు కలుగును.

సెప్టెంబరు: ఈనెల కూడా అధిక శ్రమ, వృధా ప్రయాణములు, అధిక ఖర్చు జరుగును. అయితే ధనం దుర్వినియోగం అవదు కానీ బాధ కలిగించును. ఉత్తరార్ధం ఆరోగ్యరీత్యాకొంచెం చికాకులు ప్రారంభమగును. ఆశించిన ప్రాంతములకు బదిలీ జరగవచ్చు. వ్యాపారులకు విద్యారంగమునకు సంబంధించిన వారికి ఉన్నత ఫలితములు ప్రాప్తమగును. ఉచ్ఛస్థితిని పొందెదరు.

అక్టోబరు: ఈనెల తిరిగి ఆశావాదముగా ప్రారంభ మగును. శారీరక, మానసిక ఆరోగ్యం స్థిరత్వము పొందుటవలన ఆనందదాయకంగా ఉండును. ఉన్నతమైన ఆశయములు, ప్రయత్నములు విజయవంతమగును. రాజకీయ నాయకులకు గత కొన్ని రోజులుగా దాగిన చైతన్యం తిరిగి పొంది పేరు సంపాదించు కొనెదరు: ప్రజాపయోగ పనులను సాధించెదరు. విద్యార్థులు మంచి పట్టుద లతో చదివిన ప్రథమ తరగతి పొందుటకు తగిన గ్రహస్థితి కలదు. వ్యాపారులకు కూడా నిరాశావాదం నుండి ఆశావాదముగా ఉండును.

నవంబరు: పూర్వార్ధం ఎటు వంటి ఒడిదుడుకులు లేక గతనెల వలెనే గడుచును. ఉత్తరార్ధము మాత్రం వివాదాల వలన సోదరుల వలన కొంత మానసిక చికాకులు సంభవించును. విద్యార్థులు శ్రమించిన ఫలితం ఉండవచ్చు. వ్యాపారులకు అటు, ఇటుగా ఉండును. పూర్వార్ధము అనుకూలంగా ఉన్నప్పటికీ ఉత్తరార్ధం ఆశించిన మేర వ్యాపారము జరుగదు.

డిసెంబరు: ఈనెల కొద్దిప్రశాంతంగాఉండును. మాసారంభంలో వివాదాది చిక్కులు ఉన్నప్పటికి ఉత్తరార్ధం ప్రశాంతంగాఉండగలదు. సంఘంలో పేరు వచ్చును. రైతులుపంటలపై అధికఫలసాయం పొందెదరు. పెట్టుబడులధిక మగును.

జనవరి: ఈ మాసము పూర్వార్ధము అధికారులకు, రాజకీయ నాయకులకూ యోగదాయకమైన కాలము. పదవులలో ఉన్నతి లభించగలదు. వాహన సౌఖ్యం లభించగలదు. మొదటి వారం ఆర్థికంగా సంతృప్తికరముగా ఉండును. విద్యార్థులకు అనువైనకాలము. అయితే తరువాతి కాలంలో సోదరులతో వివాదములు సంభవించును. వ్యాపారులకు మొదటివారంచాలా లాభదాయకముగా ఉండును. తరువాత కొన్ని వివాదములు సంభవించును. స్త్రీలకు, కళాకారులకు అంత ప్రోత్సాహకరంగా ఉండదు.

ఫిబ్రవరి: పూర్వార్ధం అధికారులకు వ్యతిరేక ఫలితములు ఎదురగును. ప్రభుత్వోద్యోగులకు పైఅధికారులనుండి అనవసర చిక్కులు కలుగుచుండును. రాజకీయ నాయకులకు ప్రతికూల పరిస్థితులు ఎదురగును. ఉత్తరార్ధం కూడా శత్రుజయం కలుగును. ఋణబాధలు పెరిగిపోవును. మాసాంతము వరకూ సోదరులతో చిక్కులు కలుగును. సాహసకృత్యములు చేయునప్పుడు జాగ్రత్త పాటించవలెను.

మార్చి: పూర్వార్ధము ఉద్యోగులు అపవాదులు ఎదుర్కొనెదరు. రాజకీయ నాయకులకు పదవీభంగము కలుగును. కోర్టువ్యవహారాలు వ్యతిరేక ఫలితములు వచ్చును. వాటికి దూరంగా ఉండవలెను. ఉత్తరార్ధం పూర్తిగా అను కూలముగా మారును. భూ, గృహములు కొనుగోలు చేయుదురు. వివాహమునకై ఎదురు చూచు వారికి సంతోషదాయకమైన వర్తమానములు లభించగలవు. వ్యాపారులు ఈ సం॥ అత్యున్నత లాభములుపొందెదరు. స్త్రీలకులాభదాయకమైన సమయం.



7. తులారాశిఫలం

చిత్త: 3, 4 పాదములు
స్వాతి: 1,2,3,4 పా. విశాఖ: 1,2,3 పా.

ఆదాయం	8	వ్యయం	8
రాజపూజ్యం	7	అవమానం	1

తులారాశి జాతకులకు సంవత్సరాది లగాయితు జూలై 5 వరకూ భాగ్య మందు సువర్ణమూర్తి, తదాది వత్సరాంతం దశమములో తామ్రమూర్తి. శని వత్సరాది జూలై 23 వరకు అష్టమమున తామ్రమూర్తి, తదాది వత్సరాంతం భాగ్యమందు లోహ మూర్తి. రాహు కేతువులు ఫిబ్రవరి 17 వరకు నవమ, తృతీయములందు తామ్రమూర్తులు, తదాది వత్సరాంతం అష్టమ ద్వితీయములలో తామ్రమూర్తి.

ఈ విధమైన గ్రహబల విచారణ చేయగా జూలై నెలవరకు గురుడు భాగ్య స్థానమున బలవంతుడై ఉన్నందున ఆకస్మికధనలాభం, వృత్తియందు అభివృద్ధి. తల్లిదండ్రులతో అనుకూలత పెరిగి వారి నుండి అన్ని విషయములలో సంపూర్ణ సహకారం లభించగలదు. ఉద్యోగస్థులకు పదోన్నతిలభించగలదు. నిరుద్యోగులు కొంచెం శ్రమపడిన ఉద్యోగావకాశములు కలవు. విద్యార్థులకు పూర్వార్థం అనుకూలముగా ఉన్నది. ఉత్తరార్థం శ్రమించవలసి వచ్చును. జూలై తర్వాత అధికారుల వలన చికాకులు ఏర్పడును. కార్మికులు యంత్రాగారంలలో పనిచేయు వారు జాగ్రత్తను పాటించవలెను. శని సంవత్సరం మొత్తం శుభేతరుడు కావున వైద్యుల సహకారం తీసుకొనవలసి వచ్చును. తరచు ప్రయాణం చేయు వాహన చోదకులు అతి జాగ్రత్తలను పాటించవలెను. కొత్తగా ఫ్యాక్టరీలు స్థాపించుదామనుకొనేవాళ్ళు ఈ సంవత్సరం ఆగితే మంచిది. జూలైతర్వాత తీనూహ్యంగా ఖర్చులుపెరిగి ఆర్థికంగా ఇబ్బందులు కలుగును. రాహు కేతువులు కూడా ఈ సంవత్సరం అనుకూలంగా లేని కారణంగా దూరప్రాంతాలలో నివసించు బంధువులకు సంబంధించి, ఆందోళనకరమగు వార్తలు వినవలసి వచ్చును. ధనవ్యయమగును. కాని కేతువునకు ద్వితీయస్థితి వలన సత్కార్య ములకు ఖర్చు అగును.

ఏప్రియల్: వీరికి శుభాశుభమిశ్రమంగాడున్నది. శత్రుబాధలు ఎక్కువగాడుండును. కొద్దికాలం ఇబ్బందులు ఎదురగును. సంసారమున అంతర్గత కలహాలు ఏర్పడును. తాత్కాలికం అయినప్పటికీ బయటపడవు. ఆరోగ్యం విషయంలో ఆందోళన కలిగించు పరిస్థితి ఏర్పడుచున్నది. దైవధ్యానాదుల వలన ఉపశమింపగలదు.

మే: ఉద్యోగులకు పదోన్నతులు లభించగలవు. లేదా గుర్తింపు లభించగలదు. విద్యార్థులు మంచి ఫలితములు పొందెదరు. నెల అంతయు నిరుత్సాహముగా సాగును. ఏ పని యందు ఆసక్తి లేకపోవుటవలన వృత్తియందు పైవారి నుండి ఆగ్రహం చూడవలసివచ్చును.

జూన్: ఈనెల శుభాశుభ మిశ్రమముగా ఉన్నది. ఆరోగ్యవిషయములో జాగ్రత్త పాటించవలెను. ఆత్మీయులలో పెద్దవారికి ఆరోగ్యవిషయమ్ముపై ఆందోళన కలిగించును. భూ వివాదములు తొలగిపోవును. విద్యార్థులు అధిక శ్రమ చేసిన కానీ ఆశించిన ఫలితములు రావు. ఉద్యోగులకు స్థానచలనం జరగగలదు. వ్యాపారులు ఆశించిన లాభాలు.సంపాదించలేరు.

జూలై: ఈనెల కొద్ది ఊపిరి సలుపుటకు అవకాశములు వచ్చును. చెడుకాలము క్రమంగా తొలగిపోవును. అధికారుల నుండి ఆదరణ ప్రోత్సాహం పొందెదరు. వ్యాపారులుక్రమం పుంజుకుని మాసాంత్యమునకు స్థిరపడెదరు. నూతన కార్యక్రమాలు.ప్రారంభించుటకు అనువైన కాలం కాదు. ఆర్థికస్థితి నిలకడగా ఉండును.

ఆగష్టు: ఈనెల కొన్ని ఆశావాద ప్రకటనలు వినెదరు. నిరుద్యోగులకు తమ ప్రయత్న ములు ముమ్మరం చేసిన ఫలించగలదు. శ్రమ అధికమగుట వలన చిరాకు, కోపం కలుగును. వ్యాపారులకు కూడా లాభదాయకమైన నెల. కొత్త వ్యాపారములు ప్రారంభించు టకు అనుకూలమైన కాలము.

సెప్టెంబరు: భవిష్యత్ కార్యక్రమాలను ఈ నెల యందే ప్రారంభించుకొనవలెను. ప్రయత్నములు సఫలమగును. నూతన వ్యాపారములు ప్రారంభించుకొనుటకు అనువైన కాలం. ప్రయత్నములు సఫలమగును. ఉద్యోగులు తమ వృత్తియందు సంతృప్తిని, ప్రశంసలు పొందెదరు. ఆర్థిక స్థితి కూడా అనుకూలముగా ఉండును. వ్యాపారులకు లాభాలు బాగానేవచ్చును. స్త్రీలు తమ ఆశయాలకు అనుకూలంగా నడుచుకొనెదరు.

అక్టోబరు: ఈనెల కొంత ఇబ్బందులు ఎదుర్కొనక తప్పదు. యత్నకార్య భంగముల వలన మానసిక అశాంతి కలుగును. భూమికి సంబంధించి కొంత వ్యయ మగును. స్త్రీలకు మాత్రం అనుకూలమైన కాలము. భర్తలో వారికున్న అభిమానము పెరుగును. సంసారము సక్రమముగా ఉండును.


నవంబరు: ఈనెల ఆశావాదముగానే ఉన్నప్పటికి ప్రయత్నములు అధికముగా చేసిన కానీ విజయవంతం కాజాలవు. ద్వితీయార్థం మాత్రం సుముఖంగా ఉండును. ఆర్థిక పరిస్థితి మెరుగుగానే ఉన్నది. వివాదములకు దూరంగా ఉండుట మంచిది. కోర్టు వ్యవహారములు వాయిదాలు తీసుకొనుట మంచిది. జాయింట్ వ్యాపారులు తమ భాగస్వాములతో జాగ్రత్తగా ఉండవలెను. కళాకారు లకు, నటులకు చిత్రమైన పరిస్థితులు ఏర్పడును. స్త్రీలు మానసికంగా ఒత్తిడిలకు లోనయ్యెదరు. సంసారమున మనస్పర్థలు, కలతలు ప్రారంభ మగును. వ్యాపారు లకు సామాన్యముగా ఉన్నది. అధికారులకు కష్టకాలము, రాజకీయ నాయకులకు అవమానులు ఎదురగును.

డిసెంబరు: ఆర్థిక పరిస్థితి క్రమంగా పుంజుకొనును. ప్రయత్నములు మెల్లగా విజయవంత మగును. విద్యాపరంగా అభివృద్ధి సాధించ గలరు. విద్యార్థులకు అను కూలమైన కాలము. పెద్దలతో మాట తేడాలువచ్చును. కళాకారులకు గుర్తింపు లభిస్తుంది. నటనా రంగమునకు చెందినవారికి అనుకూలమైన కాలం. రాజకీయ నాయకులకు సామాన్యంముగా ఉన్నది. వ్యాపారులు ఆచి, తూచి వ్యవహరించ వలెను. పరిస్థితుల కనుగుణంగా పెట్టుబడులు పెట్టవలెను.

జనవరి: పూర్వార్థము ప్రభుత్వోద్యోగులకు కష్టకాలము. రాజకీయ నాయకులు తమ పదవులు కాపాడుకోవలసిన పరిస్థితి ఏర్పడును. మొదటివారం అనారోగ్య సూచనలు, మానసిక చికాకులు కలుగును. తరువాత ఆర్థికముగా చాలా లాభం కలుగును. విద్యార్థులకు మంచి ఫలితములు లభించగలవు. తరువాత కాలంలో భూములు కొనుగోలు చేయుదురు. వ్యాపారులకు తొలివారం సామాన్యముగా ఉన్ననూ తరువాత మాసమంతయూ లాభదాయకంగా ఉన్నది. స్త్రీలకు ఆర్థికంగా అనుకూలముగా ఉన్నది.

ఫిబ్రవరి: మొదటి వారం వ్యాపారులకు ప్రతికూల పరిస్థితులు ఏర్పడును. తరువాతి కాలంలో చాలా లాభదాయకంగా ఉండును. వాహనములు కొనుగోలు చేయుదురు. విద్యార్థులకు చాలా ఫలవంతమైన కాలం. రాజకీయ నాయకులు తమ స్థానమును కోల్పోవు పరిస్థితి ఏర్పడగలదు. రైతులకు చాలా ఫలవంతంగా ఉండును. స్త్రీలు కొన్ని అవమానములను ఎదుర్కొనవలసివచ్చును. చేయు వృత్తు లయందు ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొనెదరు. అధికారులకు కష్టకాలము.

మార్చి: పూర్వార్థం సంతానమునకు సంబంధించి కొన్ని చికాకులు కలుగును. వివాదములలో చిక్కుకుని పెద్దలకు తలనొప్పులుతెచ్చును. అయితే వృత్తిపరంగా అభివృద్ధి సాధించెదరు. వ్యాపారులకు చాలా లాభదాయకముగా ఉండును. కోర్టు వివాదములలో చిక్కుకొందురు. అనవసర వివాదములు, ప్రయాణములు సంభ వించగలవు. విద్యార్థులు కష్టించిన ఫలితము ఉండును. సోదరుల సహకారములు లభించగలవు. గృహసౌఖ్యం లభించును. నూతన గృహము నిర్మాణము కానీ, కొనుగోలు కానీ చేయుదురు. స్త్రీలకు సన్నిహితుల ప్రోత్సాహం లభించును.



8. వృశ్చికరాశిఫలం

విశాఖ: 4 పాదము
అనూరాధ: 1,2,3,4పా. జ్యేష్ఠ: 1,2,3,4పా.

ఆదాయం	14	వ్యయం	14
రాజపూజ్యం	3	అవమానం	1

వీరికి వత్సరాది లగాయితు జూలై 5 వరకు గురుడు అష్టమములో రజిత మూర్తి. తదుపరి వత్సరాంతం భాగ్యంలో సువర్ణమూర్తి. శని జూలై 23 వరకు సప్తమములో రజితమూర్తి తదాది అష్టమంలో వత్సరాంతం తామ్రమూర్తి అదే విధంగా రాహు కేతువులు ఫిబ్రవరి 17వరకు అష్టమ ద్వితీయములలో రజిత మూర్తి తదుపరి వత్సరాంతం సప్తమ జన్మములో సువర్ణమూర్తి. ఈ విధమైన గ్రహబలం విచారణ చేయగా గురుడు జూలై వరకు. గురు శనులు సామాన్య శుభులైననూ గురుని అష్టమస్థితి వలన ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించ వలెను. అయితే ఆందోళన చెందన వసరము లేదు. అదే సమయములో శని సప్తమ స్థితి వద్ద బంధువుల సహాయ సహకారములు అందజేయగలరు. బోధన వృత్తిలోని వారికి పూర్వార్ధము కొంచెం చికాకులు కలుగును. ప్రభుత్వరంగ సంస్థలలో పని చేయువారు పై అధికారుల నుండి ఒత్తిడులు ఎదుర్కొనగలరు. రైతులకు ఫలవంతమైన కాలము. ఇనుము, నూనె మొదలైన వ్యాపారములు చేయువారు ఉత్తరార్థం భారీగా కాక స్వల్పంగా వ్యాపారం చేయుట మంచిది. అయితే జూలై తర్వాత గురుడు పూర్ణ శుభుడైనందున మానసికోల్లాసము కలుగు సంఘటనలుజరుగును. చాలాకాలంనుండి రావలసిన పాతబాకీలు వసూలగును. ఆగష్టు ప్రాంతంలో వైద్య సహాయం పొందవలెను. రాజకీయ నాయకులకు సామాన్యంగా ఉన్నది. విద్యార్థులు కష్టపడి చదువవలెను. రాహు కేతుల సంచారం కూడా ఫిబ్రవరి వరకు అష్టమ, ద్వితీయములలో ఉన్నందున వైద్యులకు సామా న్యంగా ఉండును. దైవకార్యాల నిమిత్తం ధనం ఖర్చు చేయుదురు. విదేశములలో ఉన్న బంధు వులనుగూర్చిన కొన్నివిషయములు ఆలోచించవలసివచ్చును. తదు పరి సప్తమమున రాహువు చేరినందున భార్య ఆరోగ్య విషయములో వైద్యసహా యం పొంద వలసివచ్చును. జన్మకేతువు మానసికచికాకులను కలుగజేయును. ఈసం॥రం శుభాశుభమిశ్రమంగా ఉన్నది. దైవారాధన నియమంతో చేయవలెను.

ఏప్రియల్: శుభాశుభ మిశ్రమముగా ఉన్నది. పూర్వార్థము సంతానమునకు సంబంధించి సంభాషణలు జరుగును. విద్య, వివాహాదుల విషయమై ఉత్తరార్థం శత్రువుల నుండి అపకారం వచ్చు సూచనలు ఉన్నవి. ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు కలుగవు. వ్యాపారులకు మందకొడిగా సాగును.

మే: పూర్వార్థమున ఆరోగ్యరీత్యా మానసిక అశాంతి కలుగగా ఉత్తరార్థం ఇంటి యందలి సమస్యలు, సంతానమునకు సంబంధించిన వ్యవహారములలోనూ ఉక్కిరిబిక్కిరిగా ఉండును. శత్రుబాధ, ఋణబాధలు అధికముగా బాధించును. అయినప్పటికి ఆర్థికముగా సహకారం లభించగలదు. తక్కువ పెట్టుబడి పెట్టుట వలన ఉపయోగం ఉన్నది.

జూన్: ఈనెల సామాన్యంగాఉన్నది. నిరుద్యోగులకుఉద్యోగాలు లభించవచ్చును. ఆరోగ్యవిషయం జాగ్రత్తగా ఉండవలెను. శస్త్రచికిత్సలు జరుగును. అదేవిధంగా వ్యాపారము బాగుగానేసాగును. కోర్టువ్యవహారాలు వాయిదాపడును. విద్యార్థులు కూడా సహచర దోషం పట్టును. తల్లిదండ్రులు కనిపెట్టుకొని ఉండవలెను.

జూలై: ఈనెల కూడా ఆరోగ్యరీత్యా ఇబ్బందులు కలుగును. ఆర్థికముగా కూడా ఇబ్బందులు కలుగును. కాని సమయమునకు స్నేహితులనుండి, బంధువుల నుండి సహకారము లభించగలదు. విద్యార్థులకు కష్ట కాలము. వ్యాపారులు చాలా జాగ్రత్తగా మెలగవలెను. వివాహిత స్త్రీలకు ఆనందదాయకంగా ఉండును. సుఖసంతోషములలో గడుచును.

ఆగష్టు: శుక్రుడు మాసమంతా లాభమందు సంచరించును క్రమంగా వెలుగు రేఖలు కలిగినట్లు కష్టాలను తీరి శుభములు కలుగుచుండును. ప్రయత్నించిన కార్యక్రమాలు అన్నియూ క్రమంగా పూర్తిఅగును. ఆకస్మిక ధనలాభం కలుగును. విద్యార్థులకు అన్నింటా విజయం సాధించగలరు. నిరుద్యోగుల నిరీక్షణ ఫలించు కాలం సమీపించినది. దంపతులదాంపత్యమున స్వల్పకలహాలు జరుగును.

సెప్టెంబరు: వ్యవసాయ రంగమునకు చెందిన అధికారులకు, రైతులకు ఆనందదాయకంగా ఉండును. అధికారులకుగుర్తింపు. రైతులకు ప్రశంసలు లభించును. ప్రారంభించిన పనులన్నియూ నిరాటంకంగా కొనసాగును. ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు లేనందున మనస్సునకు ప్రశాంతత లభించును. వ్యాపారం చాలా అభివృద్ధిలో ఉన్నందున వాణిజ్యవేత్తలకు సుఖ సంతోషములలో ఉండెదరు. స్థిరాస్తులు కొనుగోలు చేసెదరు. వ్యాపారులకు పోటీ పెరుగును.

అక్టోబరు: పూర్వార్థం లాభములలో సంతోషముగా గడిచిన జీవితం ఉత్తరార్థం ఒడిదుడుకులు ప్రారంభమగును. అయితే సోదరులనుండి సహాయ సహకారములు లభించుట వలన కొంచెం స్థిమితంగా ఉండును. రైతులకు లాభదాయకమైన కాలము. పంట సమృద్ధిగా పండును. ఆర్థికముగా నష్టములు ఏమియు లేనప్పటికీ మానసిక శ్రమ, అధిక మగుట వలన చికాకులు పెరుగును. విద్యార్థులకు శుభప్రదంగానే ఉన్నది. స్త్రీలకు కూడా సంసారమందు సుఖము ఉండదు.


నవంబరు: కష్ట కాలం కొనసాగుచున్నది. అన్నిటా అపజయములలో మనోల్లాసం కోల్పోయి చికాకు, కోపం పెరిగిపోయేను. స్థానచలనం జరుగును. అధికారుల నుండి విపరీతమైన ఒత్తిడులు పెరిగిపోవును. వ్యాపారము కూడా ఆశాజనకముగా లేనందున లాభ శాతం బాగా తగ్గిపోవును. తండ్రి ఆరోగ్యము క్షీణించును.

డిసెంబరు: మెల్లమెల్లగా తిరిగి పుంజుకొను పరిస్థితులు ఏర్పడుచున్నవి. గతనెల కంటే లాభదాయకంగాఉండును. శరీరఆరోగ్యంలో మార్పుక్రమంగా కనిపించును. పాత బాకీలు కొన్ని తీరుట వలన ఆర్థికముగా స్థిరత్వము లభించగలదు. వ్యాపారము తిరిగి ప్రారంభించుటకు తగిన కాలము. విద్యార్థులు శ్రద్ధగా చదివిన మంచి ఫలితములు ఆశించవచ్చును.

జనవరి: మొదటివారం కొంత భూమిని అమ్మవలసిన పరిస్థితి ఏర్పడును. తత్కారణమైన మానసిక ఆందోళనలో అనారోగ్యం బారిన పడును. అవివాహితులకు తప్పక మంచి సంబంధములు నిశ్చయమగును. ఉత్తరార్థంలో స్నేహితుల వంటి వారి వలన గొడవలలో తలదూర్చెదరు. తద్వారా గాయాలు ఇత్యాది శారీరక చికాకులు కలుగును. పూర్వార్థంలో మంచి ఆదాయం లభించును. అయితే వివాదములు కారణంగా కొంత ఖర్చగును. స్త్రీలకు సౌఖ్యవంతమైన కాలము.

ఫిబ్రవరి: ఈ మాసం అనారోగ్యములో ప్రారంభమగును. శారీరక అనారోగ్యం. రక్తసంబంధమైన వ్యాధులచే బాధించును. విద్యార్థులకు ఉన్నత ఫలితము. వ్యాపారులకు లాభదాయకమైన కాలం, అధిక లాభములు కలుగును. ఫైనాన్స్ చేయువారు కొత్తవారితో జాగ్రత్తగా ఉండవలెను. రైతులకు, రియల్‌ఎస్టేట్ రంగమునకు చెందిన వ్యాపారులకు చాలా లాభదాయకమైన కాలము.

మార్చి: విద్యార్థులలో పట్టుదలపెరిగి పరీక్షలలో మంచి ఫలితములను పొందెదరు. వ్యాపారులకు పూర్వార్థం లాభదాయకముగాను, ఉత్తరార్థము కొంచెం ఆలోచించి వ్యాపారం చేయవలసి వచ్చును. స్త్రీలకు అనుకూలమైన కాలము కాదు. సన్నిహిత బంధువులలో వివాదములు, ఉత్తరార్థంలో ఆదాయంలో మార్పు కనిపించును. లాభదాయకముగా ఉండును. రాజకీయ నాయకులకు ఉత్తరార్థం పదవీయోగం. కోర్టు వ్యవహారములకు దూరముగా ఉండవలెను.



9.ధనురాశిఫలం

మూల: 1,2,3,4 పాదములు
పూ.షాడ: 1,2,3,4 పా. ఉ.షాడ: 1 పాదం

ఆదాయం	2	వ్యయం	8
రాజపూజ్యం	6	అవమానం	1

వీరికి వత్సరాది లగాయితు జూలై 5 వరకు గురుడు సప్తమంలో లోహ మూర్తి. తరాది సంవత్సరాంతం అష్టమములో రజితమూర్తి. శని జనవరి 1 లగాయితు జూలై 23 వరకు షష్ఠమములో లోహమూర్తి. తరావి సప్తమంలో రజిత మూర్తి. రాహుకేతువులు ఫిబ్రవరి 17వరకు సప్తమ జన్మములలో లోహమూర్తులు. తరావి షష్ఠ వ్యయములలో రజితమూర్తులు. ఈ విధంగా గ్రహాల విచారణ చేయగా, గురు, శనులు జూలై వరకు కేవలం పాపులైన కారణంగా పూర్వార్ధం అన్ని విషయములలోను జాగ్రత్త వహించవలెను. ముఖ్యంగా కుటుంబంలో చికాకులు కలిగించే సంఘటనలు జరుగును. వ్యాపారులకు భాగస్వాములతో వివాదములు తలెత్తే అవకాశాలున్నవి. శనిబారిం కూడా షష్ఠమందు జరుగుచున్నందున ఆరోగ్య సమస్య లేర్పడగలవు. ఉద్యోగులు తోటి ఉద్యోగుల నుండి ఇబ్బందులు ఎదుర్కొనవలెను. అనవసర నిందలు మీద పడగలవు. రాజకీయ నాయకులు తమ పదవులు కాపాడుకొనేందుకు తంటాలు పడవలసి వచ్చును. కానీ ద్వితీయార్థం గురు, శనులు శుభత్వం పొందినప్పటికీ గురుని అష్టమస్థితి సామాన్య ఫలం. విద్యార్థులు కష్టించిన కొలది ఫలితం ఉండదు. ఫైనాన్స్ వ్యాపారులు తక్కువ మొత్తంలో వ్యాపారము చేసిన మంచిది. ఫిబ్రవరి నెల తర్వాత కేతువు వ్యయస్థితివలన సత్కార్యములకు ధనము ఖర్చు అగును. రాహు సంచార కారణముగా వైద్యులకు లాభదాయకమైన కాలం. నూనె, ఇనుము మొదలైన ద్రవ్యములకు సంబంధించిన వస్తువులకు ధరలు పెరిగి ఆయా సంబంధిత వస్తువుల వ్యాపారం చేయువారు లాభపడుదురు. న్యాయవాదులకు, ఉపాధ్యాయులకు ప్రోత్సాహకరముగా ఉండును. కాంట్రాక్టర్లకు పారిశ్రామికవేత్తలకు లాభదాయకమైనసంవత్సరం. మొత్తం మీద ఈరాశి వారికి పూర్వార్థంకంటె ఉత్తరార్థం అనుకూలంగా ఉండును.

ఏప్రియల్: ఈనెల కూడా ఆనందదాయకముగా ఉండును. అయితే చివరలో కొన్ని చిక్కులు ఏర్పడగలవు. అన్ని రంగములలో విజయం సాధించెదరు. పదోన్నతులు, అక్రిడిటేషన్, వాహనలాభం కలుగును. సంఘంలో గౌరవము పెరుగును. ఉన్నత విద్యలకు ప్రయత్నములు సఫలమగును.

మే: సంఘములో గౌరవం పెరుగును. ఆదాయము పెరుగును. పిల్లలకు వారి చదువులకు మంచిమార్గం లభ్యమగుటవల్ల ప్రశాంతంగా ఉండును. ఉత్తరార్థం అనారోగ్య కారణముల వలన కొంత నష్టం వాటిల్లును. వ్యాపారులకు బాకీలు వసూలు అగుట కష్టము. శత్రువుల పెత్తనం చెలాయించెదరు. అవివాహితులకు ఉత్తరార్థం వివాహప్రయత్నాలుసఫలమగును. రాజకీయనాయకులకు పదవులు లభించగలవు.

జూన్: ఈనెల చికాకుగా ఉండును. ఇంటియందు సమస్యలతో బంధువారలు [illegible] చికాకులు కలుగును. తరువాత అవివాహితులకు వివాహములు జరిగి వివాహితులకు మాత్రం కలతలు. మనస్పర్థలు ఏర్పడును. ఆర్థిక పరిస్థితి ఒడిదుడుకుల మార్గముగా ఉండును. ప్రభుత్వ ఉద్యోగులు కూడా పై వారి నుండి మెమోలు పొందుట, ఆగ్రహమునకు గురి అగుట జరుగును. విద్యార్థులు కష్టించిన కాని మంచి ఫలితములు సాధించరు.

జూలై: ఈనెల అనుకూలంగానే ఉన్నది కానీ కొన్నిసమస్యలు కూడా కలును. సంసారం నందు కలతలు ఏర్పడుట, వివాహ ప్రయత్నములు చివర వరకూ వెచ్చి చెడిపోవుట, సరి హద్దుల తగాదాలు ఏర్పడును. అనారోగ్యముల వలన వైద్య సహాయం గైకొనవలసివచ్చును. ఉత్తరార్థం వ్యాపారులకు లాభసాటిగా ఉన్నది. అయితే చివరలో ఒడిదుడుకులు ఎదుర్కొన వలసి వచ్చును.

ఆగష్టు: పూర్వార్థం ఆరోగ్యరీత్యా కొన్ని చికాకులు ఏర్పడినప్పటికి ఉత్తరార్థం లాభదాయకంగా ఉండును. దగ్గర బంధువుల నుండి దుర్వార్తలు వినవలసి వచ్చును. ఆకస్మికంగా ధనలాభం కలుగును. భూమి కొనుగోలు చేసెదరు. ఆర్థిక స్థితి లాభదాయకముగా ఉండును. వ్యాపారులకు లాభదాయకంగా ఉన్నది. కొత్త వ్యాపారములు ప్రారంభించెదరు. స్త్రీలకు ఉద్యోగాలందు అభివృద్ధి సాధించెదరు. విద్యార్థులకు యోగదాయకమైన కాలము.

సెప్టెంబరు: ఈనెల చాలా యోగవంతమైన కాలం. యత్నకార్యసిద్ధి, ప్రయత్నములు చేసిన పన్నులన్నియు విజయవంతమగును. రాజకీయ నాయకులకు, ప్రభుత్వోద్యోగులకు ఆదాయపరంగా లాభసాటిగా ఉండును. ఉద్యోగ ప్రయత్నములు సఫలమగుట వలన ఆనందదాయకముగా ఉండును. ఆకస్మిక ధనలాభం జరుగును. అనూహ్యంగా భూలాభం కలుగును. సంఘంలో గౌరవప్రతిష్ఠలు పెరుగును. కళాకారులకు గుర్తింపు లభించును. విద్యార్థులు మంచి ఫలితములు సాధించుదురు. గృహనిర్మాణము జరుగును లేదా కొనుగోలు చేయుదురు. వ్యాపారులు అధిక లాభం పొందెదరు.

అక్టోబరు: ఈనెల కూడా మనోవాంఛిత కార్యక్రమములు అన్నియు సంతృప్తిగా పూర్తి అగును. ప్రభుత్వోద్యోగులకు పై అధికారుల నుండి ప్రశంసలు, గౌరవము లభించును. రాజకీయ నాయకులకు ప్రజలలో గౌరవము పెరుగును. ఆకస్మిక ధనలాభం ప్రాప్త మగును. భూ, గృహ, ధనలాభం అనూహ్యంగా లభించును. విద్యార్థులకు కూడా ఆశించిన విజయములు లభించగలవు.

నవంబరు: ఈనెలకూడా గతనెలవలెనే సౌఖ్యదాయకంగా ఉండును. యత్నకార్య సిద్ధి ప్రభుత్వముల నుండి ప్రాప్తించవలసిన కార్యములన్నియు నిరాటంకముగా పొందగలరు. పదోన్నతులు వలన ఉద్యోగులకు ఆనందం ఆర్థిక లాభం కలును. విద్యార్థులకు ఉత్తరార్థం కష్టకాలం. స్త్రీలకు ఆశించిన కార్యక్రమాలుపూర్తి అగును. లాభములు కలుగును. వివాహ సిద్ధి కలుగును.


డిసెంబరు: ఈనెల కొద్ది కష్టకాలమనే చెప్పుకోవలెను. ఆర్థిక పరిస్థితుల వలన, ఆరోగ్యస్థితి వలన ఇబ్బందులు కలుగును. సంసారమున కలహములు కలతలు ఏర్పడును. వ్యాపారులకు నష్టములు కలుగుట వలన ఉత్సాహం సన్నగిలును. మానసిక అశాంతి కలును. అనారోగ్య తీవ్రతవలన వైద్య సహాయం పొందవలెను.

జనవరి: పూర్వార్థము సౌఖ్యదాయమైన కాలము. వ్యవసాయదారులకు లాభదాయకమైన కాలము. పంటలు అధికముగా పండును. వైవాహిక సంబంధములలో కొన్ని స్వల్పమైన చికాకులు ఏర్పడును. తొలివారంలో వ్యాపారం అనుకూలంగా వుండును. అదే వారంలో నరములకు సంబంధించిన అనారోగ్యం కలుగును. భూములు కొంత అమ్మవలసిన పరిస్థితి ఏర్పడును. స్త్రీలకు అధిక ఖర్చులు.

ఫిబ్రవరి: పూర్వార్థము రాజకీయ నాయకులకు, ప్రభుత్వోద్యోగులకు చాలా అనుకూలమైన కాలము. వారి వారి వృత్తుల యందు సంతృప్తిని, అభివృద్ధిని పొందుదురు. ఉత్తరార్థంలో అధికారులకు వ్యతిరేకత సంభవించును. వృత్తిరీత్యా అభివృద్ధి ఉన్నప్పటికి మానసిక చికాకులు సంభవించును. కుటుంబమునందు చిన్న చిన్న వివాదములు సంభవించును. వ్యాపారులకు అనుకూలమైన కాలము.

మార్చి: మాసమంతయు అనారోగ్యములు, మానసిక శ్రమ కలుగును. తద్వారా ఆర్థికముగా కూడా ఇబ్బంది ఎదురగును. రాజకీయ నాయకులకు లాభదాయకంగా ఉన్నది. పదవీయోగము కలుగును. ఉద్యోగులు పై అధికారుల మెప్పును పొందుదురు. విద్యార్థులు కష్టించినాగానీ ఫలితము ఉండదు. వ్యాపారులు కూడా నూతనమార్గములను వెతుకక, కొంతకాలం పాత మార్గమునందే వ్యాపారం చేయుట మంచిది. రైతులకు సామాన్యంగా ఉండును.

9



10. మకరరాశిఫలం

ఉత్తరాషాఢ: 2,3,4 పాదములు
శ్రవణం: 1,2,3,4 పా॥ ధనిష్ఠ: 1,2, పా.

ఆదాయం	5	వ్యయం	2
రాజపూజ్యం	2	అవమానం	4

వీరికి గురుడు వత్సరాది జూలై 5 వరకు షష్ఠలో తామ్రమూర్తి తదాది వత్సరాంతం సప్తమములో లోహమూర్తి. శని జూలై 23 వరకు పంచమములో తామ్రమూర్తి. తదాది వత్సరాంతం షష్ఠమంలో సువర్ణమూర్తి. రాహు, కేతువులు ఫిబ్రవరి 17 వరకు షష్ఠ వ్యయములో తామ్రమూర్తులు. తదాది వత్సరాంతం పంచమ లాభాలలో లోహమూర్తి.

ఈ విధమైన గ్రహబల విచారణ చేయగా సంవత్సరమంతా గురుడు, జూలై వరకు శనియును పాపి అయినందువలన సంవత్సరం మొత్తం రాహు కేతువులు పాపులుగాను ఉన్నందువలన వీరు సంవత్సరమంతా జాగ్రత్తగా గడపవలెను. గురు, రాహుల షష్ఠమస్థితి ఆరోగ్యంపై ప్రభావం చూపును. అదేవిధంగా ఋణ బాధలు అధికమగును. కోర్టులకు తరచు వెళ్ళవలసివచ్చును. వ్యవసాయదారులకు అనుకోని విధంగా పంట నష్టం వాటిల్లుతుంది. ఉపాధ్యాయులు అధిక శ్రమపడవలసివచ్చును. ఫ్యాక్టరీలు నడుపు వారు అగ్నిభయముకు లోనగుదురు. ఫిబ్రవరి తరువాత రాహుసంచార కారణంగా సంతానముకు ఆరోగ్యసంబంధ సమస్యలు తల ఎత్తును. ఇంటియందు తరచు వివాదములు జరుగుచుండును. భార్యాభర్తలకు పరస్పరం అవగాహనారాహిత్యంవలన మనస్పర్థలు ఏర్పడును. విద్యార్థులు రెండవ ప్రయత్నంలో విజయం సాధించగలరు. శని సంచారం వలన జూలై తర్వాత శుభుడగుట వలన గతంలో జరిగిన వివాదముల నుండి కొంత విముక్తి కలుగును. కోర్టు వ్యవహారాలు జూలై తరువాత అనుకూలంగా వచ్చును. మొత్తం మీద ఈ సంవత్సరం గ్రహచారపు ప్రభావమును సదా భగవదారాధన వలన కొంచెం ఉపశమింపచేసుకొనవలెను.

ఏప్రియల్: గత నెలకంటే అభివృద్ధిగా ఉండును. యత్నకార్యసిద్ధి సంఘమున గౌరవము పెరుగుట. ప్రారంభంలో ఆర్థిక స్థితి సామాన్యంగా ఉన్నప్పటికీ తర్వాత పుంజుకొనును. విద్యార్థులు విజయం సాధించెదరు. వ్యాపారులకు లాభసాటిగా ఉండును. మాసం మధ్యలో అనారోగ్యం వల్ల మానసికంగా శ్రమకల్గును. బంధు మిత్రులతో కలయిక ఆనందమును కలిగించును. ఆదాయమధికంగాఉండును. స్త్రీలకు భర్తతో అభిప్రాయభేదాలు తొలగును.

మే: ఈనెల చాలా అనుకూలముగా ఉన్నది. ఉత్తరార్థం మాత్రం అనారోగ్యము, వివాదాలు ఋణబాధలు ఉండును. ఖర్చుకు తగిన ఆదాయము లేని కారణంగా ఋణము చేయవలసి వచ్చును. కోర్టు వ్యవహారములకు దూరంగా ఉండవలెను. ప్రయాణములో జాగ్రత్త పాటించవలెను. దూరప్రాంతముల నుండి వచ్చు బంధు మిత్రులతో గృహము కళకళలాడును. ఉద్యోగులకు స్థలమార్పులు జరుగును. విద్యార్థులు పోటీ పరీక్షలలో విజయం సాధించెదరు.

జూన్: ఈనెల ఇబ్బందులలో నడుచును. పూర్వార్థం సామాన్యంగా ఉన్నను, ఉత్తరార్థం ఋణబాధలుపెరిగిపోవును. కోర్టులయందు అపజయం వివాదములు పెద్దవగుట. యత్నకార్యభంగం సంసారమున కలతలు సంభవించుట. రాజకీయ నాయకులకు పదవీ గండం తప్పదు. ఒక వ్యాపారులకు మాత్రం లాభకరమైన, శుభకరమైన జీవనము కలుగును. వివాహ ప్రయత్నములకు ఆటంకపడును.

జూలై: గత నెలకంటే కొద్ది సెలవు బాటు లభించును. మానసికస్థైర్యం తగ్గుముఖం పట్టును. ఆర్థికపరిస్థితి నిలకడగా ఉండును. వ్యాపారులకు సామాన్యముగా ఉన్నది. పెట్టుబడికి సమానంగా ఆదాయము వచ్చును. విద్యార్థులకు మంచి ఫలితములు లభించగలవు. భూములకు సంబంధించిన కొన్ని వివాదాలు ప్రారంభమగును. స్త్రీ సంతానం కారణంగా ఆనందకర వార్తలను వినగలరు.

ఆగష్టు: ఈనెల గతంకంటే ఆశాజనకంగానే ఉండును. అధికారములో ఉన్న అందరికీ అనగా ఉద్యోగులు, రాజకీయ నాయకులు ప్రభుత్వాధినేతలు మొదలైన వారికి తమ మిత్రుల నుండి సహచరుల నుంచి ప్రోత్సాహము సహకారములు లభించ గలవు. ఆర్థికంగా కుదుటపడును. అవివాహిత స్త్రీలకు వివాహం నిశ్చయ మగును. ఉత్తరార్థం కొన్ని చికాకులు తప్పవు. ఆకస్మిక ధనలాభం కలుగును.

సెప్టెంబరు: ఈ నెల కూడా అనారోగ్యంవలన ధనవ్యయం. అనవసర వ్యయం. వృథా ప్రయాణాలు సంభవించును. కోర్టు వివాదములు. సోదరులతో వివాదములు కలుగును. అయితే ఉన్నత ఉద్యోగాలు లభించును. వ్యాపారులకు మాసమం తయు అభివృద్ధి పరంగా బాగుండును. స్త్రీలకు అనుకూలమైన కాలము. వారు ఏ పని ప్రారంభించినా నిర్విఘ్నంగా కొనసాగును. మొత్తం మీద గత నెలకంటే కొంచెం సుఖప్రదముగా ఉండును.

అక్టోబరు: ఈనెల ఆనందకర వార్తలతో సంతోషకర విషయములతోను గడచి పోవును. అయితే ప్రారంభించిన పనులుమాత్రం నెమ్మదిగా జరుగును. ఒక్కొక్క సారి భంగమగును. చిన్నచిన్న అనారోగ్యాలు కలుగుచుండును. స్త్రీలకు ప్రశంసలు, పదోన్నతులు లభించగలవు. నిరుద్యోగులకు ప్రయత్నాలు ఫలిత ములనిచ్చును. విద్యార్థులకు మంచి ఫలితం నిచ్చును. రైతులకు పంటలు అధికంగా పండును.

నవంబరు: ఈనెల అంతా శుభప్రదముగా ఉండును. యత్నకార్యసిద్ధి. వృత్తుల యందు అభివృద్ధి. ఉద్యోగులకు పదోన్నతులు లభించును. ఆకస్మిక ధనలాభం కలుగును. గృహ ములు కొనుగోలు చేసెదరు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించెదరు. రాజకీయ నాయకులకు పదవులు లభించగలవు. పై అధికారుల ప్రశంసలు లభించగలవు. పంట భూములు కొనుగోలు చేసెదరు.

డిసెంబరు: ఈనెల అధిక ఖర్చు వృథా ప్రయాణములు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకో వలెను. ఆశించినపనులు పూర్తికాక మానసిక అశాంతి కలుగును. ఉద్యోగ ప్రయత్నములు ఫూర్తగును. ఉద్యోగ ప్రాప్తి కలుగ గలదు. వ్యాపారులకు ఆశించినమేర విక్రయం సాగదు. తద్వారా లాభములు పొందలేరు. రాజకీయ నాయకులకు పదవులు లభించగలవు. స్త్రీలకు అనుకూలమైన కాలమైనప్పటికీ వైవాహిక జీవితంలో మాత్రం సుఖం, సంతోషము ఉండవు. కలతలు ఏర్పడును.

జనవరి: పూర్వార్థము అన్ని రంగముల వారు జాగ్రత్తగా ఉండవలెను. ఖర్చులు అధికమగును. ఉద్యోగులు స్థానచలనములు పొందెదరు. స్త్రీలకు చాలా అను కూలమైన కాలము. నిరుద్యోగులకు వృత్తి లభించగలదు. కళాకారులకు మంచి ప్రోత్సాహకరమైన అవకాశములు లభించగలవు. వ్యాపారులకు అనుకూలమైన కాలము. వ్యవసాయదారులకు చాలా అనుకూలమైన కాలము. రాజకీయ నాయ కులకు ప్రజల మద్దతు లభించగలదు.

ఫిబ్రవరి: పూర్వార్థమున అధికారులకు అనుకూలమైన కాలము. ప్రభుత్వోద్యోగు లకు పై అధికారుల నుండి ఒత్తిడి పెరుగును. ఉత్తరార్థము వృత్తియందు అభివృద్ధి లభించును. వ్యవసాయదారులకు పంటలు చాలా అభివృద్ధికరముగా ఉండును. వ్యాపారులకు పూర్వార్థము లాభదాయకముగాను, ఉత్తరార్థము మిశ్రమముగాను ఉండును. స్త్రీలకు చాలా సౌఖ్యదాయమైన కాలము. ఫైనాన్స్ రంగమునకు చెందినవారు స్వల్పమొత్తమున వ్యాపారం చేసిన మంచిది.

మార్చి: పూర్వార్థము విద్యార్థులకు చాలా విజయవంతమైన కాలము. ఆర్థికముగా ఈ మాసమంతయు అధిక లాభదాయకముగా వున్నది. వ్యాపారులకు ఆశించిన దానికంటే అధికమైన లాభమును పొందుదురు. స్త్రీలకు అభివృద్ధి కలుగును. వృత్తియందు అభివృద్ధి లభించును. వ్యవసాయదారులకు సామాన్యముగా వున్నవి. రాజకీయ నాయకులకు అనుకూలం కాదు.



11. కుంభరాశిఫలం

ధనిష్ఠ: 3,4 పాదములు
శతభిషం: 1,2,3,4 పా; పూర్వాభాద్ర: 1,2,3 పా.

ఆదాయం	5	వ్యయం	2
రాజపూజ్యం	5	అవమానం	4

వీరికి సంవత్సరాది జూలై 5వరకు పంచమంలో రజితమూర్తి. తరువాత సంవత్సరాంతం షష్ఠమంలో తామ్రమూర్తి శని జూలై 23 వరకు చతుర్థమందు సువర్ణమూర్తి. తరువాత పంచమములో లోహమూర్తి. రాహుకేతువులు ఫిబ్రవరి 17 వరకు పంచమ లాభములలో సువర్ణమూర్తులు. తరువాత సంవత్సరాంతం చతుర్థ, దశమములలో తామ్రమూర్తులు. ఈవిధంగా గ్రహముల విచారణ చేయగా జూలై వరకు గురుడు సామాన్యముగాను, శని పూర్ణముగాను శుభులు. తరువాత శుభపూర్ణ సేవలు అయిన కారణంగా పూర్వార్థం అన్నివిధాలా అనుకూలంగా ఉండును. సంతానమునకు సంబంధించిన కార్యక్రమములు శుభఫలితములనిచ్చును. సంతానము లేని వారికి సంతానము కలుగు సూచన లున్నవి. వాహనములు, భూ, గృహాదులు నిర్మాణము కానీ, కొనుట కానీ జరుగగలవు. ఫ్యాక్టరీలు, మాల్, ఇనుము మొదలైన వ్యాపారములు చేయువారు పూర్వార్థం అనుకూలంగా ఉన్నది. ఉత్తరార్థంలో సేవ సంయమనములో వ్యవహరించవలెను. జూలై తర్వాత ఆరోగ్యమును జాగ్రత్తగా చూసుకొనవలెను. వైద్య సహకారం తీసుకొనవలసి వచ్చును. సంతాన విషయమై కొన్ని చికాకులు కలుగును. స్థానచలనములు కలుగును. వాహనాదుల యందు జాగ్రత్త వహించవలెను. విద్యార్థులకు పూర్వార్థం మంచి ఫలితముల నిచ్చును. ద్వితీయార్థము శ్రమపడవలసి వచ్చును. వైద్యులకు లాభదాయకమైన సంవత్సరం. రాజకీయ నాయకులకు మిశ్రమముగా ఉన్నది. మొత్తం మీద ఈ సంవత్సరం ఈ రాశి వారికి అనుకూలముగా ఉన్నది.

ఏప్రియల్: ఈనెల మిశ్రమ ఫలదాయకముగా ఉండును. ఆర్థికముగానూ, వ్యాపారం గాను భూములు కొనుగోలు చేసెదరు. వ్యాపారులకు స్థిరముగా ఉండక హెచ్చు తగ్గులుగా జరుగుచుండును. అయితే ఆదాయం మాత్రం సంతృప్తిగానే ఉండును. నటనారంగానికి చెందినవారికి సంతృప్తికరంగా ఉండదు.

మే: ఈనెల గతమంత అనుకూలంగా లేనప్పటికీ ఆశాజనకంగానే ఉండును. అధికారులకు ప్రమోషన్లు లభించగలవు. అందరితో కలసిపోవుటవలన మంచి పేరు లభించును. భూములు కొనుగోలు చేసెదరు. స్త్రీలకు ఉన్నత పదవులు లభించును. ఆఫీసులలో ప్రత్యేక గుర్తింపు లభించును. రాజకీయనాయకులకు కూడా గుర్తింపు, పదవులు లభించగలవు.

జూన్: ఈనెల అనుకూలంగానే ఉన్నది. వృత్తియందు అభివృద్ధి జరుగును. ఆర్థికంగా చాలా బాగుండును. ఆదాయం పెరుగుట వలన ఋణబాధలు తొలగి పోవును. విద్యార్థులు ఉన్నతవిద్యకు మంచిమార్గములు లభ్యమగును. స్త్రీలకు మాసారంభంలో లాభదాయకంగా ఉన్నను నెలంతా దగ్గర శత్రువుల వలన అపకారం జరుగును. దుష్ప్రచారం చేయుట, మనసుకు బాధ కల్గించెదరు. అందువల్ల వీలైనంత వరకు ఏకాంతంలో ఉండుట మంచిది.

జూలై: సంతానమునకు చికాకులు కల్గును. అధికారులకు గౌరవం, ప్రతిష్ఠ పెరుగును. బయట శత్రువులు కూడా పెరుగుటకు వ్యాపారులకు లాభసాటిగా ఉండును. విద్యార్థులకు యోగకాలమే కానీ శ్రద్ధగా చదివితేనే ఫలితాలు లభించగలవు. రాజకీయ నాయకులకు వ్యక్తిగతంగా సంతృప్తి లభించగలదు. స్త్రీలకు

కష్టకాలమే. శత్రుబాధలు పెరుగును. సంసార ములో కలతలు ప్రారంభమగును.
ఆగష్టు: ఈనెల మొత్తం చికాకులు, వివాదములతో సాగును. ప్రారంభించిన పనులు పూర్తిగాక మానసికముగా అశాంతి, శత్రువుల నుండి ఎదురుదెబ్బలు, ఋణమిచ్చిన వారినుండి ఒత్తిడులు సరిహద్దు తగాదాలు ఏర్పడును. వ్యవసాయ రంగమునకు కొన్ని ఇబ్బం దులు ప్రారంభ మగును. ఉత్తరార్ధం కొన్ని సమస్యలు తగ్గుముఖం పట్టును. విద్యార్థులు కష్టించిన కాని ఫలితముండదు. స్త్రీలకు చికాకులు పెరుగును. కోర్టు వ్యవహారములు నడపవలసి వచ్చును.
సెప్టెంబరు: శుభాశుభ మిశ్రమంగా ఉన్నది, వివాహ ప్రయత్నము మందకొడిగా సాగును. వ్యవహారములు సావకాశముగా ఉండును. పనియందు ఉత్సాహము ఉండదు. ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరముగా ఉండును. పరిస్థితి సామాన్యంగా ఉన్నందున విద్యార్థులు శ్రమించిన కానీ ఫలితం ఉండదు. స్త్రీలకు గత నెల పరిస్థితి నుండి మార్పు కనిపించును. కుటుంబ సభ్యుల ఆదరణ లభించగలదు.
అక్టోబరు: శుభాశుభముగా ఉన్నది. ఆరోగ్య పరిస్థితి కుదుటపడినప్పటికి కొత్త సమస్యలు ప్రారంభమగును. అనవసర ధనవ్యయం. ఆకస్మికంగా ధనము నష్ట పోవుట సంభవించును. ప్రారంభించిన కార్యక్రమములన్నియు కొనసాగుచుం డును. వ్యాపారం కూడా లాభసాటిగా ఉండదు కానీ నష్టములు కూడా లేకుండా సామాన్యముగాఉన్నది. స్త్రీలకు,కళాకారులకు యోగవంతమైనకాలం. అవకాశము లు మెండుగా లభించును.
నవంబరు: మాస ప్రారంభములో చికాకులుగా ఉన్న మానసిక స్థితి క్రమంగా సంతృప్తి కరంగా మారును. ఉత్తరార్ధం పదోన్నతులు, సంఘగౌరవం పెరుగును. పంటల యందు అధిక శ్రద్ధ వహించవలెను. రాజకీయనాయకులు కూడా ప్రత్యేక లాభములు ఏమియు లేవు. విద్యార్థులకు ఉత్తరార్ధం నుండి ఆశించిన విధంగా విద్య జరుగు చుండును. స్త్రీలకు బాగానే ఉన్నది. కానీ కొన్ని కొత్త సమస్యలు ప్రారంభమగును. భర్తతో అనుకూలతకు భంగము వాటిల్లును. ఆశించిన మేర విజయాలు లభించవు.
డిసెంబరు: రాజకీయ నాయకులకు గౌరవం పెరుగును. వారికిపదవులు లభించ గలవు. విద్యార్థులకు అనుకూలమైన కాలం స్త్రీలకు మానసిక అశాంతి కల్గును. వ్యాపారులకు లాభసాటిగా ఉన్నది. కొత్త వ్యాపారాలు ప్రారంభించెదరు. వైశ్యులు రాజకీయప్రవేశం అనుకూలంగా ఉన్నది. ఆరంభించిన పనులు ఆటంకంలేక సావకాశంగా సాగుచుండును.
జనవరి: పూర్వార్ధము అధికారులకు లాభదాయకముగా వుండును. రాజకీయ నాయకులకు పదవులు లభించగలవు. ఉత్తరార్ధము శత్రువృద్ధి కలుగును. వ్యాపా రులకు మాత్రం మాసమంతయు లాభదాయకముగా వున్నది. వ్యవసాయదారుల కు అంతంత మాత్రంగా వుండును. ఉత్తరార్ధము అన్ని రంగముల వారికి పై అధికారులనుండి వ్యతిరేక భావము ఎదురగును. విద్యార్థులకు విజయవంతమైన కాలము. అవివాహితులకు వివాహ కాలము. విద్యార్థులకు కార్యసిద్ధి కలుగును.
ఫిబ్రవరి: అధికారులకు స్థానచలనము కలుగును. నిరుద్యోగులకు ఆశాభావంగా వుండును. స్త్రీలకు వివాహ ప్రయత్నములు ఫలించును. రాజకీయ నాయకులకు శత్రు భయము కలుగును. వ్యాపారులు తమ వృత్తియందు జాగరుతలో వ్యవహ రించవలెను. విద్యార్థులు శ్రమించిన మంచి ఫలితములను సాధించగలరు. కోర్టు వ్యవహారముల్కు దూరముగా వుండవలెను. పారిశ్రామిక రంగం వారు జాగ్రత్తగా వ్యవహరించవలెను.
మార్చి: పూర్వార్ధము చిన్న చిన్న అనారోగ్యములు కలుగును. మానసిక చికాకులు కలుగును. అధికారులకు వృత్తియందు చికాకులు కలుగును. ఉత్తరార్ధము విద్యార్థులకు అనుకూలమైన కాలము. ఉన్నత ఫలితములు సాధించగలరు. వాణిజ్యరంగమునకు చెందిన వారు అధికమైన లాభములు పొందుదురు. ఫైనాన్స్ రంగమునకు చెందిన వారు మంచి ఆదాయమును పొందుదురు. వ్యవసాయ దారులు కూడా అధికమైన పంటలు పొందుదురు. అవివాహితులకు శుభసూచక ముగా వున్నది.



12.మీనరాశిఫలం

పూర్వాభాద్ర:4 పాదం
ఉ.భాద్ర:1,2,3,4 పా రేవతి: 1,2,3,4పా

ఆదాయం	2	వ్యయం	8
రాజపూజ్యం	1	అవమానం	7

వీరికి వత్సరాది జూలై 5వరకు గురుడు చతుర్థంలో సువర్ణమూర్తి. తదా పంచమంలో రజితమూర్తి. శని జూలై 23వరకు తృతీయంలో రజితమూర్తి. తదా వత్సరాంతం చతుర్థములో సువర్ణమూర్తి. రాహుకేతువులు ఫిబ్రవరి 17వర చతుర్థ, దశమములో రజితమూర్తి తదాదీ వత్సరాంతం తృతీయ, లాభముల రజితమూర్తి. ఈ విధమైన గ్రహబల విచారణ చేయగా ప్రధాన గ్రహములై గురు, శని, రాహు, కేతువులు మొత్తం సంవత్సరం శుభఫలదాయకులు. వీరి సంవత్సరం మొత్తం శుభపరంపరలలో సంతోషం ఉండును. సంతానాని సంబంధించి, విద్య, ఉద్యోగ వివాహములకు సంబంధించి మంచి సంఘటన జరుగును. విద్యార్థులు అత్యున్నత స్థాయిని పొందే అవకాశములు మెండు ఉన్నవి. ఉద్యోగస్థులు, వ్యాపారులు తమ స్థాయి నుండి పదోన్నతి పొందగలర కర్షకులకు సంతృప్తికలుగజేయును. విదేశములకు వెళ్ళు ఆలోచనలో ఉన్నవా లమకు అనుకూలమైన ప్రోత్సాహ సహకారములు పొందగలరు. కోర్టు.వ్యవహా ములు అనుకూలముగా వచ్చును. దూరబంధువుల నుండి శుభవర్తమాన ము వినెదరు. అయితే శరీర ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించవలెను. సంవత్స మధ్యలో లాటరీలు మొదలగు వ్యవహారముల వలన అనూహ్య ధనలాభ కల్గును. మొత్తమ్మీదగతకొద్దిసం॥రాలకంటే ఈసం॥రంఅనుకూలంగా ఉండున

ఏప్రియల్: ఈనెల సామాన్యముగా ఉన్నది పూర్వార్థము ఆరోగ్యరీత్యా కొద్ది చి కులు కలుగును. వైద్యసహాయం తీసుకొనవలసి వచ్చును. వాణిజ్యవేత్తలక వ్యాపారస్థులకు కష్టకాలమే. ఆశించిన మేరకు వ్యాపారం సాగదు. ఉత్తరార్థ మాత్రం ప్రభుత్వ అధికారులలో జరగలవసిన పనులు అన్నియూ సక్రమము ఉండును. ఆర్థికస్థితి మెరుగవును. పొరుగువారిలో సంబంధములు దృఢమగు వలనవారి సహకారం లభించగలవు. సన్నిహితులసమాగమం జరుగును. విద ర్థులు మంచి ఫలితములు సాధించే అవకాశం ఉన్నది. స్త్రీలకు విద్యయంద ఆర్థికముగానూ లాభదాయకముగా ఉండును.

మే: శుభాశుభంగా ఉండును. ఆర్థికస్థితి అనుకూలంగానే ఉండును. పై అ కారులనుండి, పెద్దలనుండిప్రశంసలు, గుర్తింపులభించును. ఆదాయం అధికం లభిం చును. తండ్రియొక్క సహకారం లభించగలదు. వ్యాపారులకు సంతృప్తి రంగా ఉండును. యత్నకార్యసిద్ధి. వివాదారహితంగాసమస్యలు పరిష్కారమగున స్త్రీలకుఅనుకూలంగా ఉన్నది. హరిప్రయత్నములన్నియూ సఫలమగును.

జూన్: ఈనెల నుండి క్రమంగా అభివృద్ధిలోనికి వచ్చును. ప్రయత్నించిన పను న్నియు సక్రమముగా పూర్తి అగుట వలన మానసిక సంతృప్తి లభించును. పా దాయకంగా ఉండును. ఆస్తులకు సంబంధించిన వ్యవహారాలందు విజయ సాధించెదరు. భూములను కొనుగోలుచేసెదరు. అవివా హితులకు వివాహ జరుగును. సంతానమునకు సంబంధించి మంచివార్తలు వినెదరు.

జూలై: ఈనెలంతయూ సంతోషకరంగా ఉండును. ప్రయత్నించిన పనులన్నియు సం తృప్తికరముగా పూర్తి అగును. అధికారుల నుండి గుర్తింపు లభించగలదు అయితే మధ్య మధ్యలో సంతానమునకు అనారోగ్యము కలుగును.. ఆందోళ

చెందవలసిన అవసరం లేదు. సోదరులు కూడా మంచి వృద్ధిలోనికి వచ్చెదరు. వారికి ఆర్థిక సహాయం చేసెదరు. ఆర్థికస్థితి సంతృప్తిగానే ఉండును. వ్యాపారం స్థిరంగాసాగదు. హెచ్చు తగ్గులుగా ఉండును.

ఆగష్టు: ఈనెల నుండి కొంతకాలం కష్టములు ప్రాప్తమగును. పుత్రులకు సంబంధించి ఆలోచనలు చేయవలసి వచ్చును. భూపరమైన ఆదాయము అధికముగా ఉండును. సోదరులతో వివాదములు, కోర్టు వ్యవహారములు సంభవించును. ఆర్థికస్థితి బాగానే ఉన్ననూ సమయమునకు అందుబాటులో లేనందున ఋణములు చేయవలసివచ్చును. ఇక శుక్ర సంచారము వలన స్త్రీలకు శారీరక రుగ్మతలుకల్గును. భర్తఆదరణ లభించగలదు. సుఖసంతోషాలకు కొదవుండదు.

సెప్టెంబరు: ఈనెల అంతయూ కార్యభంగములు జరుగును. నూతనముగా ఏ పని ప్రారంభించకుండా ఉండుట మంచిది. కోర్టు వ్యవహారములు నడుచును. అనుకూలమైన తీర్పులు లభించును. శతృవులపై జయం సాధించెదరు. అయితే భూవివాదములు మన సును క్లేశపరుచును. సంసారములో అభిప్రాయభేదములు కలుగును. మానసిక చికాకులు కల్గును. వ్యాపారులకు భాగస్వాముల సహకారం వలన అధిక లాభములు సాధించెదరు. వాహనాలు కొనుగోలు చేసెదరు. విద్యార్థులకు చాలా యోగకాలము.

అక్టోబరు: కుటుంబ కలహాలు అధికమేగును. మనస్పర్థలు, అభిప్రాయభేదముల వలన మానసిక అశాంతి కలుగును. ఆరోగ్యస్థితి కూడా చిరాకుగా ఉండును. భూవివాదములు, కోర్టు వ్యవహారములు తగ్గుముఖం పట్టును. విద్యార్థులకు శ్రమించిన ఫలితం ఉండవచ్చును. రాజకీయ నాయకులకు ఆరోగ్యముపై దృష్టి సారించవలెను. వ్యాపారులకు అనుకూలంగానే ఉన్నది. లాభములు పొందెదరు.

నవంబరు: ఏ పని యందు ఉత్సాహం లేకపోవుట అధికారులకు పైవారి నుండి ఆగ్రహము చవిచూసెదరు. స్థలమార్పులు సంభవించును. ఉత్తరార్థం కొద్ది మార్పు జరుగును. ఆర్థికస్థితి చెప్పుకోతగిన మేర ఉండదు. అలాగని నిరుత్సాహంగానూ ఉండదు. సామాన్యంగా ఉండును. వివాహ ప్రయత్నాలు కొంత కాలం వాయిదా వేసుకొనవలెను. ఆకస్మిక ధనలాభ సూచనలు ఉన్నవి.

డిసెంబరు: సంవత్సరాంతమైన ఈ మాసము నుండి వెసులుబాటు లభించును ఆకస్మిక ధనలాభము ప్రాప్తించును. యత్నకార్య జయము, కోర్టుల యందు విజయం సాధించెదరు. అధికారులకు పదోన్నతులతోపాటు స్థానచలనం కూడా సంభవించును. వ్యాపారులకు నూతన మిత్రులు పరిచయం అగును. వ్యాపారం సంతృప్తికరంగా జరుగును. ఆరోగ్యస్థితి కూడా పరిశీలించుకోవలెను.

జనవరి: ఈ మాసమంతయు అనుకూలమైన కాలం. అన్ని రంగముల వారు అభివృద్ధిని పొందెదరు. వ్యాపారులు తమ పరిధిని విస్తరించుకొందురు. ఫైనాన్స్ రంగమునకు చెందినవారు మంచి లాభమును పొందుదురు. విద్యార్థులు విజయం సాధించుదురు. స్త్రీలు తమ వృత్తియందు అభివృద్ధి సాధించెదరు. రాజకీయ నాయకులకు పదవీయోగం కనిపించుచున్నది. ప్రభుత్వోద్యోగులు పదోన్నతి పొందెదరు. ఉత్తరార్థం మానసిక చికాకులు ఎదుర్కొనవలసి వచ్చును.

ఫిబ్రవరి: ఈ మాసమంతయు శుభాశుభామిశ్రమముగా వున్నది. వ్యాపారులకు మొదటివారం లాభదాయకముగా నున్న, తరువాత కాలము గడ్డుగా వుండును. విద్యార్థులు శ్రమించినా గానీ ఫలితముండదు. వ్యవసాయదారులకు మాసమంతయు అనుకూలముగా వున్నది. రాజకీయ నాయకులకు పూర్వార్థం అనుకూలంగా వున్నది. ఉత్తరార్థం పదవీభంగము కలుగును. స్త్రీలకు అనుకూలమైన కాలము.

మార్చి: ఈ మాసమంతయు చికాకుగా గడచును. పూర్వార్థము అధిక వ్యయము, ఉత్తరార్థము అనారోగ్యము సూచించుచున్నది. అందువల్ల వైద్యసహాకారము తీసుకొనవలసివచ్చును. వ్యాపారులకు అనుకూలమైన కాలము. వ్యవసాయదారులకు సామాన్యముగా వుండును. రాజకీయ నాయకులకు తమ పరిధిలో జాగ్రత్తగా వుండవలెను. స్వపక్షముల నుండియే వ్యతిరేక భావనలు వ్యక్తపరుచుదురు. సిలకు లాభదాయకమైన కాలము. అనుకూలమైన ఫలితములు సాధించెదరు.



శుభ ముహూర్త విషయములు

1. వివాహము : విది, తది, పంచ, సప్త, దశ, త్రయోదశి తిథులు, బు
గురు, శుక్రవారములు, వృష, మిథు, కర్కా, కన్య, తులా, ధనుర్మీ
లగ్నములు, రోహి, మృగ, ఉత్త, హస్త, స్వాతి, అనూ, మూల, పూ.వ
ఉ.భా., రేవతి నక్షత్రముల యందు వైశాఖ, జ్యేష్ఠ, కార్తీక, మార్గశిర, మాఘ
ఫాల్గుణ మాసములందు చేయవచ్చును. మరియు రవి మీనము
వుండగా చైత్రములో వివాహము కూడదు. మేషములో సూర్యుడు ఉండ
చైత్రములో ముహూర్తము పెట్టవచ్చును. ముహూర్త లగ్నానికి 7వ స్థానవ
గ్రహ శూన్యమై వుండాలి. 8వ స్థాన శుద్ధి చూడవలెను. కుమారునకు
కుమార్తెకు ఒకే ముహూర్తములో వివాహము జరిపించరాదు.

భార్య చనిపోయిన వారు తిరిగి పెండ్లి చేసుకొనవలెనంటే పోయి
భార్యకి పుట్టిన పిల్లలు బ్రతికి వుంటే బేసి - నెల, సంవత్సరాలలో పిల్ల
లేనిచో సరి - నెల, సంవత్సరాలలో తిరిగి పెండ్లి చేసుకొనవచ్చును.

2. నిశ్చయ తాంబూలములు: విది, తది, పంచ, సప్త, దశ, శుక్ల ఏకాద
త్రయోదశి, పౌర్ణమిలందు, ఆది, బుధ, గురు, శనివారములు, అశ్వి, పు
పుష్య, హస్త, చిత్త, అనూ, శ్రవ, ధని, శతభిషం తారలయందును లగ్న
మొదలు పంచ నవముల యందు పాపగ్రహ శూన్యమైన మంచిది.

3. పెండ్లి కొడుకుని, పెళ్ళి కూతురిని చేయుటకు : అశ్వి, పున, పుష్య, హ
చిత్త, స్వాతి, అనూ, శ్రవ, ధని తారలయందును, ఆది, బుధ, గురు,
వారముల యందును. 2,3,5,7,10,11,13 తిథుల యందును ల
మొదలు పంచమ, భాగ్యస్థాన శుద్ధిని చూడవలెను.

గురుడు సింహమందు సంచరించుసమయమందు కళ్యాణం జరిపి
రాదు. వివాహము జరిగిన ప్రథమ, చైత్ర మాసమందు పుట్టిన ఇంట ఉం
కూడదు. జనకునికి కీడు. ఆషాఢంలో అత్తవారింట వున్నచో మామకు ప
కల్గును. వివాహమునకు ముందు జనకుడు చనిపోయిన యెడల
ఏడాది జననికి 6 నెలలు, భార్యపోతే 3 నెలలు, అన్నదమ్ములకు 1
నెలలు, జ్ఞాతులు పోయిన యెడల ఒక నెల సమయంను విడిచి తదు
వివాహము చేసుకొనవలయును.

4. పెండ్లిపీట : పెండ్లిపీట 37 అంగుళముల పొడవు, 5 అంగుళము
వెడల్పు, 6 అంగుళముల వెడల్పు వుండవలెను.

5. నిషేకము : విది, తది, పంచ, సప్త, దశమి తిథుల యందు, అశ్వి, రో
ఉత్త, హస్త, స్వాతి, అనూ, శ్రవ, శత, ఉ.షా. ఉ.భా నక్షత్రముల యం
సోమ, బుధ, గురు, శుక్రవారములు లగ్నశుద్ధి వున్న వృష, మిథు, కర
కన్య, తులా, ధనూ, మీన లగ్నములు శ్రేష్ఠము. సంధ్య, శ్రాద్ధ, వ్రత ప
దినములందు చేయరాదు.

6. గర్భాదానము : సోమ, బుధ, గురు, శుక్ర వారములు, విది, తది, పంచ, సప్త, దశ, త్రయోదశి తిథులు, రోహి, మృగ, పున, పుష్య, ఉత్త, హస్త, చిత్ర స్వాతి, ఉ.షా. ధని, శతభిష నక్షత్రములు, వృష, కర్కా, కన్య, తులా, ధనుర్మీన లగ్నములు మంచివి.

సంధ్యా వేళలు, శ్రాద్ధ దినములు, పర్వదినములు, నైధన తారలు వుండరాదు. లగ్నాష్టములలో గ్రహ శూన్యమై వుండాలి. గురు, చంద్ర, శుక్రుడు బలంగా వుండవలెను. వివాహం అయిన 16 దినములలోపున ముహూర్తము చూడనవసరంలేదు.

7. నూతన వధూ ప్రవేశం : అశ్వి, రోహి, మృగ, పుష్య, ఉత్తరాత్రయం, హస్త, చిత్ర, స్వాతి, అనూ, శ్రవ, మఖ, మూల, పున, జ్యేష్ఠ ధని, రేవతి నక్షత్రముల యందు 2,3,5,7,10 తిథుల యందు, బుధ, గురు, శుక్ర వారముల యందు, వృష, మిధు, కర్కాట, సింహ, వృశ్చిక, ధను కుంభ మీన లగ్నముల యందు మంచిది.

వివాహము అయిన 6వ రోజున మొదలుకొని, 16 దినములలోపున ముహూర్తములు చూడనవసరం లేదు.

8. గాజులు పెట్టుటకు : 5దవ మాసంలో గాని, ఏడవ మాసంలోగాని పెట్టవలెను.

9. పుంసవన సీమంతములు : రోహి, హస్త, చిత్ర, శత, రేవతి నక్షత్రములు 2,3,5,7,10,13,15 తిథుల యందు బుధ గురు శుక్రవారములు, మేష, మిథున, కుంభ, ధనూ, తులా లగ్నములు తృతీయ మాసమందు పుంసవనము, 4,6,8 మాసములు సీమంతమువకు మంచిది.

వివాహ చక్రశుద్ధి

౯ సంపద	౨ శుభం	3 వంశహాని
౮ ధాన్యం	౧ మరణం	౪ వైధవ్యం
౭ స్త్రీ వ్యభిచారిణి	౬ ఋణవ్యధ	౫ కాలవృద్ధి

సూర్యుడు ఉన్న నక్షత్రము మధ్య రాశి వరుసగా ప్రదక్షణ క్రమ ములో చంద్ర నక్షత్రములను బట్టి ఫలితము చెప్పవలెను. ఒక్కొక్క రాశికి మూడు నక్షత్రముల చొప్పున నిర్ణయము.

మాంగల్య చక్రశుద్ధి

శుక్రుడున్న నక్షత్రము నుండి చంద్రనక్షత్రము వరకు లెక్కింపగా వివాహ చక్రమునందు వలెనే ఫలితము చెప్పవలెను.

10.

ప్రసూతి విషయములు

1. ప్రసవమునకై పుట్టింటివచ్చుటకు: 7లేదా 9వ నెలలో మంచిరోజు చూసికొనిరావలెను. మూడోసారిప్రసవము పుట్టింటజరుగుట ఆచారంలో లేదు. మేనమామకు దోషము.

2. బాలింతకు పథ్యము: లగ్నాత్తుపదవయింట పాపగ్రహముగాని వీక్షణగాని లేకుండ చూడవలెను. 2,3,5,7,9,10,11,13,15 తిథులు రోహిణి, మృగ, పున, పుష్య, అనూ, శ్రవ, ధని, శత, రేవ, ఉత్తరాత్రయము, బుధ గురు, శుక్రవారములు మంచివి.

3. పురిటిస్నానము : ప్రసవమైన 11వ రోజున చేయించవలెను. లేకున్న బేసి సంఖ్యరోజున చేయించవలెను. ఆది, మంగళ, గురువారములు అశ్విని, రోహిణి, మృగ, ఉత్తరాత్రయం హస్త, స్వాతి,అనూ రేవ మంచివి.

4. శిశువను ఊయలలో పరుండబెట్టుటకు : ప్రసవమైన లగాయితు 21,23,25,27,29 వరోజున జరిపించవలెను. బాలింతరాలిచే జల పూజ చేయించి మాతిలో చేద వేయించవలెను. 2,3,7,10,11,13 తిథులు మృగ, పున, పుష్య, హస్త, అనూ, మూల, శ్రవణాది నక్షత్రములు, సోమ, బుధ, గురు వారములు మంచివి.

5. శిశువుకు మొలత్రాడు కట్టుటకు : పురిటి శుద్ధి రోజునగాని, నెలపురిటి శుద్ధిరోజున గాని కట్టుట ఆచారము. అశ్వి, రోహి, మృగ, పుష్య, ఉత్తరా త్రయము, హస్త అనూ, మూల, రేవ, మంగళవారము మంచిది. పురిటిలో ఊడిన శిశువు బొడ్డును మొలత్రాడునందు ధరిపంజేయుట మంచిది.

6. శిశువును ప్రథమముగా గృహాంతరమునకు తీసికొని వెళ్ళుటకు : నెలలోపున అయితే బేసిసంఖ్య రోజునగాని, తదుపరి బేసినెలలో మంచి రోజుగాని తీసికొని వెళ్లవలెను. 2,3,5,7,10,11,13,15 తిథులు అశ్వి, మృగ, పున, పుష్య, హస్త, విశా, అనూ, రేవతినక్షత్రములు బుధ, గురు, శుక్రవారములు శుభగ్రహదృష్టిలో ఉన్న కన్య, కుంభ, తుల, మకర, వృశ్చికలగ్నములు మంచివి.

బాలారిష్ట దోషములు

జననకాల లగ్నమునకు చంద్రుడు 8 యింటను, కుజుడు 7 యింటను, రాహువు 9 యింటను, శని 1 యింటను, గురుడు 3 యింటను, సూర్యుడు 5 యింటను, శుక్రుడు 6 యింటను, బుధుడు 4 యింటను, కేతువు 12 యింటను యున్న పక్షమున బాలారిష్ట దోషములు సంభవించును. శిశువు జన్మించిన లగ్నమునకు 1,5,6,7,8,12 ఇండ్లయందు పాప గ్రహములు కూడియుండినను లేక పాపగ్రహములచే చూడబడినను మరియు క్షీణచంద్రుడు 12వ రాశియం దుండగా 1, 8వఇండ్లయందు పాపగ్రహములుండినను బాలారిష్టదోషములు సంభవించును.

బాలారిష్ట దోషభంగము

శిశువు జన్మించిన లగ్నమునకు పై చెప్పిన స్థానములయందు ఆయా గ్రహము లుండినను, ఆయా రాసులను బలవంతులగు శుభగ్రహములు చూచినను, కేంద్రస్థానములయందు అనగా 1, 4,7, 10 రాసులందు కనీసం ఒక శుభ గ్రహముండినను బాలారిష్ట దోషము తొలగి దీర్ఘాయుష్యము కలుగును.



బిడ్డల విషయము

1. నామకరణము : 2,3,5,7,10,11,13 తిథులు, అశ్వి, రోహి, మృగ, పున, పుష్య, హస్త, స్వాతి, విశా, అనూ, శత, ఉత్తరాత్రయము, అష్టమశుద్ధితో వృష, సింహ, వృశ్చి, కుంభ లగ్నములు మంచివి. బిడ్డ జనములగాయితు 11 లేదా 21 నుండి నెలలోపున బేసిసంఖ్య రోజునగాని లేదా బేసినెలలో మంచి రోజుగాని నామకరణము చేయవలెను.

2. కేశఖండన : అశ్వి, మృగ, పుష్య, శ్రవ, ధని, శతభిషం నక్షత్రములు మంచివి.

3. ముక్కు చెవులు కుట్టుటకు : అష్టమశుద్ధి గురుబలము ఉన్న వృషమిథు, కుంభ, కన్య, ధను, మీన, లగ్నములతో పగటి సమయమున జరిపించవలెను. భర,కృత్తి,ఆర్ద్రే, మఖ, పూర్వాత్రయం విశా, జ్యేష్ఠ మూలాది నక్షత్రములు తప్ప మిగిలినవి మంచివి. సోమ,బుధ, గురు, శుక్రవారములు 2,3,5,7,10,13 తిథులు మంచివి.

4. అన్నప్రాసనము : మగశిశువులకు 6,8,10,12 నెలలలోనూ స్త్రీశిశువులకు 7,9,11 నెలలలోనూ లగ్నములలో జరుపవలెను. అశ్వి, రోహిణి, పుష్య, హస్త, చిత్త, స్వాతి, అనూ, శ్రవ, ధని, శత, ఉత్తరాత్రయము రేవతి తారలు మంచివి. 2,3,5,7,10,13 తిథులు, సోమ, బుధ, గురు, శుక్రవారములు శుభము.

5. దత్తత స్వీకారము : లగ్నాత్ పంచమంలో పాపగ్రహములు గాని, వాటి దృష్టిగాని లేకుండ ఉండవలెను. 2,3,5,7,10 తిథులు. శుద్ధములో 11,13 తిథులు, బుధ, గురు, శుక్రవారములు, రోహి, పున, పుష్య, ఉత్తరాత్రయము, హస్త, స్వాతి, అనూ, శ్రవ, రేవతి నక్షత్రములు మంచివి. లగ్నములో శుభగ్రహము ఉండవలెను.

6. ఉపనయనము : అష్టమ శుద్ధి ఉండవలెను. లగ్న కేంద్రంలో పాపులు గాని చతుర్థంలో రవిగాని ఉండరాదు. తల్లితండ్రులకు కూడ తారాబలము, చంద్రబలము చూడవలెను. అనాధ్యాయ రహితమైన 2,3,5,7,10 తిథులు, అశ్వి, రోహి, మృగ, పున, పుష్య, ఉత్తరాత్రయము హస్త, స్వాతి, అనూ, శ్రవ, ధని, శత, రేవతి నక్షత్రములు మంచివి.

త్రికప్రసవము

ముగ్గురు పుత్రులపైన కన్య పుట్టినను, ముగ్గురు కన్యలపైన పుత్రుడు పుట్టినను తల్లిదండ్రులకు, కులమునకు గొప్ప అరిష్టము. జ్యేష్ఠునకి ధన హానియు, బహుదుఃఖమును సంభవిచును. ఈ దోషము శాంతించుటకై యథోక్తశాంతి నాచరించవలెను.

శిశు జనన నక్షత్ర పాదదోషములు

నక్షత్రములు	1వపాదం	2వపాదం	3వ పాదం	4వ పాదం
అశ్వని	శిశువునకు తండ్రిగండం	శుభం	శుభం	శుభం
భరణి	శుభం	శుభం	పితృమాతృ	శుభం
కృత్తిక	శుభం	శుభం	పితృమాతృ	శుభం
రోహిణి	తల్లి, మే.కు	తల్లి,మే.కు	మే.మా.కు	మే.మాకు
మృగశిర	శుభం	శుభం	శుభం	శుభం
ఆర్ద్ర	శుభం	శుభం	శుభం	స్వల్పదోషం
పునర్వసు	శుభం	శుభం	శుభం	శుభం
పుష్యమి	శుభం	పితృమాతృ	పితృమాతృ	శుభం
ఆశ్లేష	స్వల్పదోషం	ధనహాని	మాతృగండం	స్వల్పదోషం
మఖ	శిశుగండం	మంచిది	పితృమాతృ	మంచిది
పుబ్బ	శుభం	శుభం	శుభం	స్వల్పదోషం
ఉత్తర	పితృమాతృ	శుభం	శుభం	స్వల్పదోషం
హస్త	శుభం	శుభం	పితృమాతృ	శుభం
చిత్త	పితృమాతృ	పితృమాతృ	స్వల్పదోషం	సా.శాంతి
స్వాతి	శుభం.	శుభం	శుభం	శుభం
విశాఖ	బంధుగండం	బంధుగండం	విశేషశాంతి	విశేషశాంతి
అనూరాధ	శుభం	శుభం	శుభం	శుభం
జ్యేష్ట	శతృహాని	ధనహాని	పితృగండం	సోదరగండం
మూల	పితృమాతృ	పితృగండం	ధనహాని	శుభం
పూర్వాషాడ	శుభం	శుభం	పితృమాతృ	శుభం
ఉత్తరాషాడ	శుభం	శుభం	శుభం	శుభం
శ్రవణం	శుభం	శుభం	శుభం	శుభం
ధనిష్ట	శుభం	శుభం	శుభం	శుభం
శతభిషం	శుభం	శుభం	శుభం	శుభం
పూర్వాభాద్ర	శుభం	శుభం	శుభం	స్వల్పదోషం
ఉత్తరాభాద్ర	శుభం	శుభం	శుభం	శుభం
రేవతి	శుభం	శుభం	శుభం	శిశుగండం

శాంతి విధానము: శిశువు వర్జ్యం, దుర్ముహూర్తం, అమావాస్య గ్రహణ సమయములందును ఒకప్పుడు ప్రేగులు మెడకు చుట్టుకొని పుటినమూ లేదా తల్లిదండ్రుల, సోదరసోదరీ జన్మనక్షత్రములందు గాని మీది పళ్ళతో జన్మించినచో శాంతి తప్పక చేయవలెను. హోమ శాంతి, అమ్మవారికి కుంకు మార్చన, రుద్రాభిషేకము జరుపవలెను.

శాంతి నక్షత్రములు

అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి, ఆర్ద్ర, పుష్యమి, ఆశ్రేష, మఘ, పుబ్బ ఉత్తర, హస్త, చిత్త, విశాఖ, జ్యేష్ఠ, మూల మిక్కిలి దోషతారలు. జ్యేష్ఠ చివరి 4 ఘ లు మూల ప్రారంభమున 4 ఘ॥లు అత్యంత దోషము. పుష్యమి 2వ పాదం కర్కాటకలగ్నం, పూ.షాఢ 3వ పాదం ధనుర్లగ్నం, చిత్త 2వ పాదం కన్యాలగ్నం, ఉత్తర 1వ పాదం సింహలగ్నము నందు పగలు పుత్రజననం తండ్రికి రాత్రి పుత్రికా జననం తల్లికి గండము.

బ. చతుర్దశి, అమావాస్య సంధ్యాకాలం గ్రహణసమయం వర్జ్య దుర్మహూర్త సమయములు. తల్లి తండ్రి సోదరుల జనన నక్షత్రము లందు జననమైన మిక్కిలి దోషములు కాన శాంతి జరిపించవలెను. మరియు నాళీ వేష్టం (ప్రేగులుమెడలో వేసుకొనుట), మేనమామకు రోగం.

నవవిధశాంతులు

దుష్టనక్షత్రములందు స్త్రీలు రజస్వలలైనపుడు, గండనక్షత్రములలో శిశు జననమైనపుడు జరపవలసిన శాంతి 9 విధములు.

1. **తైలావలోకనము** (నూనెలో నీడ చూచుట) : కంచు లేదా మట్టి పాత్రలో తగినంత మంచి నూనె పోసి అందులో పగడం, ముత్యం ఉంచాలి. ఉప్పు గుట్టగా పోసి ఈ పాత్రను దానిపై ఉంచి ముందు గణపతిని తదుపరి తైల పాత్రను పూజించి ఆతైలంలో ఒకరి ముఖము ఒకరు చూసికొనవలెను.

2. **రుద్రాభిషేకం** : నక్షత్రము యొక్క దోషమును బట్టి నిర్వహించవలెను. శక్త్యానుసారము ముగ్గురుకాని, అయిదుగురుకాని, ఏడు, తొమ్మిది లేదా పదకొండు గాని బ్రాహ్మణులను నియమించి రుద్రన్యాసయుక్తముగా 11 మార్లు శివాభిషేకము, పూజ జరిపించవలెను. బ్రాహ్మణులను భోజన తాంబూల దక్షిణలచేత సత్కరించి ఆశీస్సులు పొందవలెను.

3. **సూర్యనమస్కారములు** : ఒంటికాలిపై నిలచి అరుణ మంత్రమును 108 పర్యాయములు జపించవలెను. దీనికి ఒకరు, ముగ్గురు, అయిదుగురు, బ్రాహ్మణులను యధాశక్తి నియమించవలెను.

4. **మృత్యుంజయజపము** : అపమృత్యు దోషము తొలగుటకై యధాశక్తి బ్రాహ్మణులను నియమించి లక్షసార్లు మృత్యుంజయజపము జరిపించుట యుక్తము.

5. **నక్షత్రజపము** : తగు మంది బ్రాహ్మణులను నియమించి నక్షత్రమున కొక్కంటికి 108 నుండి 1008 పర్యాయములు శాంతి మంత్రము జపింప చేయవలెను.

6. నవగ్రహజపం: నవగ్రహములకు 9 మంది విప్రుల చే ఆయా శాంతి ని మంత్రములను జపింపచేయవలెను.

7. హోమము: నవగ్రహముల పేరిట తగు హోమము (అగ్నిపూర్వకము చేయించవలెను.

8. సూవాసినీ పూజ: శక్త్యానుసారము ముత్తైదువులకు భోజనము తాంబూలాదులు పూవులు పండ్లు సమర్పించి నమస్కరించి ఆశీస్సు పొందవలెను.

9. ఈ ఎనిమిదింటి అనంతరము బ్రాహ్మణులకు సమారాధన చే వలెను. ఈ తొమ్మిది ప్రకరణములతో చేసినది శాంతి యనబడును. జరిపించిన సర్వ నక్షత్ర గ్రహదోషములు, అపమృత్యుభయములు తొ శుభము పొందగలరు.

రోహిణి నక్షత్ర జనన విషయము

రోహిణీనక్షత్రమున మేనల్లుడు జన్మించిన యెడల, మేనమ నూనెలో శిశుముఖమున చూచి, కొబ్బరికాయను పగులకొట్టవలయు ఈ ఆచారము పురాణాంతర్గతమైన శ్రీకృష్ణకంసచరిత్ర వలన లోకప పరగా వ్యాప్తమైయున్నది.

శిశువునకు నాలుగవమాసమునందలి మంచి రోజున, అభ్యంగన గావించి అలంకరించి దేవాలయమునకు తీసుకువెళ్ళి, దేవునిపూజ దేవదర్శనమును చేయించి ఇంటికి తీసుకువచ్చిన పిమ్మట మంచిరో బయటుదేరదీసి, మేనమామ ఇంటికిగాని, పినతల్లిఇంటికిగాని, పెద ఇంటికి గాని తీసుకొని వెళ్లవలయును. దీనికి నిష్క్రమణము అనిపేరు. జాతకర్మ, నామకరణములకంటె అతి ముఖ్యమైనది. నిష్క్రమణ అ జననగృహము నుండి మొదటి ప్రయాణము అని అర్థము.


ఈ విషయమును పూర్తిగా తెలియగోరువారు ముహూర్తమార్త పాలకారోహణము, భూమ్యుపదేశన, సదుగ్ధపాన, శిశునిష్క్రమణ ప్రక మునందు చూడవలయును.

పుట్టుకోరలు

శిశువు దంతములతో సహా పుట్టినప్పుడు కుజశని రాహు కేతువ ప్రత్యేక ప్రత్యేకముగా 200 చొ॥న జపమును చేయించవలయ పండదితుల అభిప్రాయమైయున్నది. రుద్రాభిషేకము గావించుట శ్రే సాంప్రదాయమై యున్నది.

మీదిపళ్లు

శిశువునకు ముందుగా, మీదిపళ్లు మొలచినచో ఆపండ్ల సం కొబ్బరికాయలను గాని, గుమ్మడికాయలను గాని పగులకొట్టి పా రుద్రాభిషేకమును చేయించవలయును. ఇదికూడ ప్రాచీనాచరమే.



విద్యారంభము శుభ ముహూర్తములు

1. విద్యాభ్యాసము : 2,3,5,7,10 తిథులు, అశ్విని, మృగ, పుష్య, పున, ఆరు, ఆశ్రే, హస్త, చిత్త, స్వాతి, మూల, శ్రవ, రేవతి నక్షత్రములు మేష, కర్కా, తుల, మక, మీన లగ్నములు ఆది, సోమ, బుధ, గురు, శుక్రవారములు మంచివి. అనాధ్యాయనరహితమై అష్టమ శుద్ధి కల్గి ఉండవలెను.

2. వేదాధ్యయనము : అశ్వి, ఆర్ద్ర, పున, పుష్య, హస్త, చిత్త, స్వాతి, అనూ, మూల, పూ.షా., శ్రవ, ఉత్తరాత్రయం, రోహి, రేవతి నక్షత్రములు మంచివి. రిక్త తిథులు 4,8,9,14 పూర్ణిమ తిథులు పనికిరావు. సప్తమి, త్రయోదశిలు మధ్యమము మిగిలిన తిథులు ఉత్తమము. ద్విస్వభావ రాశులు మంచివి.

3. లలితకళలు : సోమ బుధ, గురు, శుక్రవారములు, ఉత్తరాత్రయము అనూ, పుష్య,హస్త, జ్యేష్ఠ, శత, ఆరు,.ధని, రేవత్యాది నక్షత్రములు శుభము.

4. ఉద్యోగములో చేరుటకు : అశ్విని, హస్త, పుష్య, మృగ, చిత్త, అనూ, రేవతినక్షత్రములు, బుధ గురు, శుక్రవారములు మంచివి. రవి, కుజులు 10,11 స్థానములలో ఉన్న మంచిది.

5. శస్త్ర చికిత్స : పౌర్ణమి కాకుండ శుక్ల పక్షమున మంచిది. చవితి నవమి, చతుర్దశి తిథులు, ఆరు, జ్యే, ఆశ్రే, మూల నక్షత్రములు, మంగళ, శనివారములు మంచివి. చంద్రుడు జన్మరాశి యందుండగా పాపగ్రహాక్రాంత యున్నపుడు, చంద్ర స్థిత నక్షత్రమునకు పాపగ్రహాక్రాంత యున్నపుడు మంచిది కాదు. అష్టమ శుద్ధి గలలగ్నమందు కుజుడు బలవంతుడై యుండగా మంచిది.

6. ధర్మశాస్త్రము : అశ్వి, మృగ, శ్రవ, ధని, శత, హ, చి, స్వా, విశా, అనూ, పుష్య, రేవతి మంచివి.

7. మంత్రోపదేశము : 2,3,5,7,10,13 తిథులు సోమ, బుధ, గురు, శుక్రవారములు అశ్వి, రోహి, పున, పుష్య, ఉత్త, మృగ, స్వాతి, అనూ, శ్రవ, రేవత్యాదినక్షత్రములు వృష, మిథు, కర్కా, కన్య, తుల, ధను, మీన లగ్నములు మంచివి.

8. వ్యాకరణ విద్యకు : 2,3,5,7,10,11,13 తిథులు అశ్వి, రోహి, మృగ, ఆర్ద్ర, పున, పుష్య, హస్త, చిత్త, స్వాతి, విశా, అనూ నక్షత్రములు, సోమ బుధ, గురు, శుక్ర, వ్యాకరణ విద్య నభ్యసించుట శుభము.

9. గణిత విద్యాభ్యాసము : రోహి, ఆర్ద్ర, పుష్య, హస్త, అనూ, శతతార, పూ.భా, రేవ నక్షత్రములు, బుధ, గురు, శుక్రవారములు మంచివి.

10. న్యాయశాస్త్రము : అశ్వి, రోహి, పున, స్వా, శ్రవ, హ, శతతార, ఉత్తరాత్రయం, సోమ, బుధ, గురు, శుక్రవారములు మంచివి.

11. వైద్యవిద్యకు : 2,5,7,10,13,15 తిథులు, ఆది, సోమ, మంగళ, బుధ, గురు వారములు మంచివి, భర, కృ, రోహి, మఖ, పూ.ప, పూ.షా, పూ.భా, విశాఖ తప్ప, తక్కినవి శ్రేయోదాయకము.



ప్రథమ రజస్వలా విషయము

శుభనక్షత్రములు : అశ్వి, రోహి, మృగ, ఆర్ద్ర, పుష్య, ఉత్తరాత్రయం, చిత్ర స్వాతి, విశా, అనూ, మూల, శ్రవ, ధని, శత, రేవ మంచి నక్షత్రములు. నక్షత్రబలమునకు విశేషము ఉన్నది కావున దోషనక్షత్రమునకు శాంతి జరిపించవలెను. భర్తయొక్క జన్మనక్షత్రమైనను హాని.

దుష్ట నక్షత్రములందు ప్రథమంగా రజస్వల అయిన యెడల హోమ యుక్తమైన శాంతి జరిపించి దానాదులు నిర్వహించి తిరిగి శుభనక్షత్రము లో రజోదర్శనమైన తదుపరి శుభముహూర్త కాలమందు గర్భాదానము చేయాలి. ఆ విధంగా చేసిన యెడల సత్సంతాన ప్రాప్తి కలుగును మరియు గ్రహణ సమయములందు, సంక్రాంతి యందు, అశుభమై నిద్రా సమయములందు, అర్ధరాత్రి యందు ప్రథమ రజస్వల అయిన యుక్తమైన శాంతులు నిర్వహించవలెను.

శుభతిథులు : 3,5,7,10,11,13,15 తిథులు శుభము.

శుభవారములు : గురు, శుక్ర, మంచివి. సోమ,బుధ, సామాన్యశాంతి ఆ మంగళ శనివారములు అధికశాంతి.

శుభలగ్నములు : వృష, మిథున, కర్కా, కన్య, తులా, ధనూ, మీ లగ్నములు మంచివి. తక్కినవి చెడ్డవి. లగ్నము బలయుతమైనచో సామా న్యశాంతి చాలును.

వేళావిశేషములు : ప్రాతః కాలం చిరసౌభాగ్యం, ఉషః కాలం సౌభాగ్యలోప పూర్వాహ్నం-పుణ్యక్షేత్రదర్శనం, మధ్యాహ్నం-ధనవతి, పుత్రవతి సాయ త్రం-జారగుణం-సంధ్యలందు - చెడుప్రవర్తన. అర్ధరాత్రి - బాలవైధవ్య

రాత్రివేళ నిర్ణయం : రాత్రి రజస్వల అయినచో రాత్రిని 3 భాగములు చే రెండుభాగముల కాలము పూర్వదినము, మూడవ భాగకాలము పరది మునకు చెందును.

దుస్తులు : తెల్లని వస్త్రములతో ప్రథమరజస్వలయైన సర్వశుభప్రదము శుభ్రమైన, మంచివైన, జీర్ణముకాని వస్త్రములతో ప్రథమరజస్వల యగు క్షేమము.

నూతన వస్త్రాభరణములు ధరించుటకు : సోమ, బుధ, గురు, శుక్ర ములు మంచివి. మంగళవారము కీడు. అశ్వి, హస్త, చిత్త, స్వాతి, వి అనూ, ధని, రేవ తారలు మంచివి. ఉత్తరాత్రయం, పుష్యపునతారలుచెడ్డ

ముక్కుకుట్టించుకొనుటకు : అశ్వి, మృగ, పున,పుష్య, ఉత్తరాత్రయం, చిత్త, స్వాతి, శ్రవ, ధని,రేవత్యాదితారలు శుక్లపక్షమున 2,3,5,7,10 తిథు సోమ,బుధ, గురు, శుక్రవారములు ఉదయకాలమున మంచిది.

కాటుక : ఆది శుక్ర శనివారములు అశ్వి, చిత్త, స్వాతి, విశా, అనూ, రేవ తారలు కాటుక పోయుటకు మంచిది.



బల్లి, తొండ పడుట వలన కలుగు శుభాశుభములు


పురుషులకు

శిరస్సు- కలహం
బ్రహ్మరంధ్రమున- మృత్యువు
ముఖము - ధనలాభం
ఎడమకన్ను- శుభం
కుడికన్ను - అపజయం
నుదురు - బంధుసన్యాసం
కుడిచెవి - దుఃఖము
ఎడమచెవి - లాభము
పైపెదవి -కలహము
క్రిందిపెదవి - ధనలాభం
రెండుపెదవులపై - మృత్యువు
నోటియందు - రోగప్రాప్తి
ఎడమమూపు - జయం
కుడిమూపు - రాజభయం
చేతియందు - ధననష్టము
మణికట్టునందు - అలంకారప్రాప్తి
మోచేయి - ధనహాని
వ్రేళ్ళపై - స్నేహితులరాక
కుడిభుజము - కష్టము
ఎడమభుజము - అగౌరవము
తొడలపై - వస్త్రనాశనము
మీసములపై - కష్టము
పాదములవెనుక - ప్రయాణము
కాలివ్రేళ్ళు - రోగపీడ
పాదములు - కష్టము

స్త్రీలకు

తలమీద - మరణసంకటం
కొప్పుపై- రోగభయం
పిక్కలు - బంధుదర్శనము
ఎడమకన్ను - భర్తప్రేమ
కుడికన్ను - మనోవ్యథ
వక్షమున అత్యంతసుఖము
పుత్రలాభం
కుడిచెవి - ధనలాభం
పైపెదవి - విరోధములు
క్రిందిపెదవి - నూతనవస్తులాభము
రెండుపెదవులు - కష్టము
స్తనమునందు - అధిక దుఃఖము
వీపుయందు - మరణవార్త
గోళ్ళయందు - కలహము
చేతియందు - ధననష్టము
కుడిచేయి - ధనలాభము
ఎడమచేయి - మనోచలనము
వ్రేళ్ళపై - భూషణప్రాప్తి
కుడిభుజము - కామరతిసుఖము
బాహువులు - రత్నభూషణప్రాప్తి
తొడలు - వ్యభిచారము, కామము
మోకాళ్ళు - బంధనము
చీలమండలు - కష్టము
కుడికాలు - శత్రునాశనము
కాలివ్రేళ్ళు - పుత్రలాభం

బల్లి తలమీద నుండి క్రిందికి దిగిన హాని, క్రింది నుండి పైకి ప్రాకిన వెంటనే దిగినచో మంచిది.



పాడి - పంట

1. క్రొత్త భూమిలో కృషి ప్రారంభమునకు: ఆది, మంగళ, బుధ, శుక్రవారములు ఉత్తమము. సోమవారము మధ్యమము. అశ్విని, ఉత్తరాత్రయం, అనూరాధ, హస్త, చిత్ర, స్వాతి, రోహిణి, ధనిష్ఠ, మఖ, రేవతి, మూల నక్షత్రములు మంచివి. రిక్త దగ్ధతిథులు పాడ్యమి, అమావాస్య వైధృతి, వ్యాఘాత, వ్యతీపాతయోగములు, భద్రకరణము విసర్జించతగినవి.

2. ఏరువాక సాగుకు, భూమి దున్నుటకు: అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, మఖ, హస్త, చిత్ర, స్వాతి, విశాఖ, అనూరాధ, మూల, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ ఉత్తరాభాద్ర రేవతి నక్షత్రములు, ఆది, మంగళ, గురువారములు శుభప్రదము. వృషభ, మిథున, కన్య, ధను, వృశ్చిక, మీన లగ్నములు మంచివి. మేషలగ్నము పశునాశనము. సింహమున విష జంతు భయము, మకరము సస్యనాశము. కర్కాటకమున వర్ష హాని. తుల ప్రాణహాని. కుంభము చోరభీతి.

3. విత్తనములు నాటుటకు: బుధ, గురు, శుక్రవారములు, అశ్విని, రోహిణి, అనూరాధ, మృగశిర, ఉత్తరాత్రయం, హస్త, పుష్యమి, చిత్ర రేవతి, స్వాతి, మూల, మఖ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం ఈ నక్షత్రములు శుభకరము. ఏరువాక లగ్నములు అనుసంచవలెను.

4. పొలి పెట్టుటకు: అశ్విని, రోహిణి పునర్వసు, పుష్యమి, మఖ, హస్త, చిత్ర స్వాతి, అనూరాధ, మూల, రేవతి ఈ నక్షత్రములు, 3, 5, 8, 10, 13, 15 తిథులు గురు, శుక్ర, ఆదివారములు శుభకరములు.

5. వరి ఆకు ఊడుటకు: అశ్విని, రోహిణి, మృగశిర, పుష్యమి, మఖ ఉత్తర, హస్త, చిత్ర, స్వాతి, అనూరాధ, మూల, రేవతి నక్షత్రములు. సోమ, బుధ, గురు, శుక్రవారములు రిక్త తిథులు. చవితి, నవమి, చతుర్దశి తిథులు మంచివి.

6. కుప్పవేయుటకు - మార్చుటకు: అశ్విని, రోహిణి, మృగశిర, పుష్యమి, చిత్ర, స్వాతి, అనూరాధ, మూల, శ్రవణం, ధనిష్ఠ ఉత్తరాత్రయం, పూర్వాత్రయం, రేవతి నక్షత్రములు శుభము.

7. క్రొత్త ధాన్యము ఇంటికి చేర్చుటకు: సోమ, గురు, శుక్రవారములు చిత్ర, రేవతి, మృగశిర, అనూరాధ, పుష్యమి, హస్త, నక్షత్రములు మంచివి.

